


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 13 జూన్ 2025

పేజీలు 14




విద్యుత్ శాఖలో అటెండర్ స్థాయి నుంచి చీఫ్ ఇంజనీర్ స్థాయి వరకు అందరూ ఒక్కటేనంటూ ఏకంగా విద్యుత్ శాఖకు సంబంధించిన నివేదికలు ఆధారంగా చూపుతున్నాయి. డైరెక్టర్లు ఇతర ఉన్నత స్థాయికి చెందిన వారు మాత్రమే ఇతర వ్యవహారాలలో జోక్యం చేసుకుంటారు. వారు విద్యుత్ శాఖలో ఉన్నత ప్రమాణానికి చెందినవారుగా వారిని పరిగణిస్తారు. ఇక్కడ విద్యుత్ శాఖలో అటెండర్ స్థాయి నుంచి చీఫ్ ఇంజనీర్ స్థాయి వరకు కూడా సమానమే అనే భావన కేవలం కాగితాలకే పరిమితమైంది.

# అధికార 'దర్పం'

04

- కింది స్థాయి ఉద్యోగులు అంటే చులకన...
- జిల్లాలోని కుందుర్పిలో రాజరిక వ్యవహారం
- ఉన్నతాధికారులు పైన కూర్చుంటే...
- ఓ అండ్ ఎం స్టాఫ్ పై ఉన్నతాధికారుల కింది చూపు
- ఉద్యోగులలో తీవ్ర వ్యతిరేకత
- వైరల్ గా మారిన వ్యవహారం

**అనంతపురం, మేజర్ న్యూస్**

జిల్లాలోని కుందుర్పి విద్యుత్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగుల సమావేశంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో ప్రధానంగా విద్యుత్ శాఖకు సంబంధించి ఆ డివిజన్ ఉన్నతాధికారులు పైన కూర్చుంటే విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయిలో అత్యంత కీలకంగా వ్యవహరించే సిబ్బందిని కింద కూర్చోపెట్టిన చిత్రాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. ఏకంగా వీటిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిలో భాగంగా కనీస కనికరం లేని ఉన్నతాధికారులు వారిని అత్యంత నీచంగా చూశారు అనే భావన వారిలో కలిగిందని దీనిని ఆధారంగా చేసుకుని విద్యుత్ శాఖలో ఇతర డివిజన్లకు చెందిన ఉన్నతాధికారులు తాము వారిలాగా మిమ్మలను కింద కూర్చోబెట్టడం లేదని వారు ఎద్దేవా చేస్తున్నారు.



## టిడిపి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి

### కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కందికుంట

- ప్రతి హామీని అమలు చేస్తాం.. సుపరిపాలన లో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపు

**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో టీడీపీ కూటమి పాలన ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో గురువారం కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని కేకు ను కట్ చేయడం జరిగింది. అనంతరం కార్యకర్తలకు పంచి పెట్టారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు హామీలను కూడా అమలు చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకురావడం జరిగిందని, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. హామీలలో భాగంగా

మిగతా 02




08

## ప్రభుత్వ వైఫల్యం వల్లే..

### దళిత, గిరిజన విద్యార్థినులపై అఘాయిత్యాలు

- బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోకపోతే ఉద్యమిస్తాం
- అనంతలో వైసీపీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి



## నేటి నుంచి అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు

మూడు రోజుల పాటు ఉత్సవాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :**

బెలుగుప్ప గ్రామంలో శాంతి దామంలో వెలిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు స్వస్తి శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం జ్యేష్ఠ బహుళ విదియ మొదలు చవితి వరకు 2025 సంవత్సరం జూన్ 13, 14, 15వ తేదీలలో (శుక్ర, శని, ఆది వారాల్లో) శ్రీ అవధూత శ్రీ ఎర్రితాత 89వ ఆరాధన ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమం వివరాలు 13వ తేదీ జ్యేష్ఠ బహుళ విదియ శుక్రవారం నాందీ పూజ సాయంత్రం గణపతిపూజ, గోపూజ, గంగపూజ, ధ్వజరోహణము, స్వస్తిపుణ్యాహ వాచనము రాత్రి నంది వాహన సేవ 14వ తేదీ జ్యేష్ఠ బహుళ తదియ శనివారం "శ్రీవారి ఉత్సవం" ఉదయం 8 గంటల నుండి అభిషేకంలు, బిల్వార్చన, పల్లికీ సేవ

మిగతా 04



## తాడిపత్రిలో పర్యటించిన జల శక్తి అభియాన్ కేంద్ర బృందం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో జలశక్తి అభియాన్ కేంద్ర బృందం గురువారం పర్యటించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించు 6వ జాతీయ జల అవార్డు–2024 (6వ నేషనల్ వాటర్ అవార్డ్స్ - 2024) నామినేషన్ కొరకు తాడిపత్రి పురపాలక సంఘము తరపున దరఖాస్తు చేయడం జరిగినది. ఈ సందర్భంగా దాఖలు చేసిన నామినేషన్ వివరాలను ప్రామాణికంగా పరిశీలించుటకు జలశక్తి అభియాన్ విభాగం తరపున శాస్త్రవేత్త వైష్ణవి పరిహార్ మరియు సిడబ్ల్యుసి డిపార్టుమెంట్ ఇంజనీర్ బి. నాగరాజు కలసి పట్టణాన్ని సందర్శించారు. పట్టణంలోని రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, లిక్విడ్ వెస్ట్ మేనేజ్ మెంట్, మంచినీటి సరఫరా, చెట్ల నాటకం తదితర అంశాలపై వివిధ ప్రాంతాలలో

02

## నూతన సీడీపీఓగా బాధ్యతలు చేపట్టిన చల్లా లలిత

### అంగన్వాడీ సిబ్బంది తమ విధులు బాధ్యతగా నిర్వహించాలి



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె సెక్టార్ శింగనమల సీడీపీఓగా చల్లా లలిత తన బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇక్కడ సీడీపీఓగా విధులు నిర్వర్తిస్తున్న ఉమా శంకరమ్మ సాధారణ బదిలీలో భాగంగా అనంతపురం రూరల్‌కు బదిలీపై వెళ్లడం జరిగింది. అనంతపురం అర్బన్ సీడీపీఓగా పనిచేస్తున్న చల్లా లలితను శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓగా జిల్లా అధికారులు బదిలీ చేశారు. ఈసందర్భంగా ఆమె నేటి దినపత్రిక సూర్య తో మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించడం తమ ప్రధాన లక్ష్యంగా తెలిపారు. గర్భిణి మహిళలు,బాలింతలు, చిన్నారులు, తల్లుల ఆరోగ్య సంరక్షణ, పోషకాహార సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ప్రత్యేకంగా శిశు సంక్షేమం, బాలికల విద్య, పోషకాహారం, వైద్య సేవలు తదితర రంగాల్లో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని చల్లా లలిత హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో సేవలు నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన మద్దతు అందిస్తానని తెలిపారు.అంగన్వాడీ సిబ్బంది తమ విధులకు సరైన సమయంలో హాజరవ్వడంతో పాటు వారి విధులు కూడా సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేశారు. ప్రభుత్వం విధించిన నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

## దొడగట్టలో రైతులకు సబ్సిడీ వేరుశనగ పంపిణీ

### వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు



డి. హీరేహళ్ మేజర్ న్యూస్: మండలంలోని దొడగట్ట గ్రామం లో గురువా రం వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు ఆధ్వర్యంలో బోయ రామాంజనేయులు ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు.. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికే వ్యవసాయ సహాయకుడు తిప్పే స్వామి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి

▸ మొదటి పేజీ తరువాయి

గురువారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్లాదున్నిసా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు, కౌన్సిలర్లు కే ఎస్ బహవుద్దీన్, ఆల్ఫా ముస్తఫా, మహబూబ్ బాషా, కటిక ఖాదర్బాష, చాంద్ భాష, ఇతర నాయకులు ఉన్నారు.

## విత్తన ఉత్పత్తి క్షేత్రం ఏవోగా మహేష్



కనేకల్లు, మేజర్ న్యూస్ : స్థానిక వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్రం నందు వ్యవసాయ అధికారిగా మహేష్ బాధ్యతలు చేపట్టారు. కుందుర్పి మండలం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా కనేకల్ ఫారంకు వ్యవసాయ అధికారిగా బదిలీపై మహేష్ వచ్చారు. వీరికి వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్రం అధికారులు సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నూతన ఏవో మహేష్ మాట్లాడుతూ కనేకల్ మండలంలోని అతిపెద్ద ఫారం విత్తన ఉత్పత్తి మరింత అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు అలాగే విత్తన ఉత్పత్తి క్షేత్రంలో మేలైన వంగడాలను పరిచయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## పాత్రికేయుల పిల్లలకు విద్యలో ఫీజు మినహాయింపు కల్పించాలి

### మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేత



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణ ఏపీయూడబ్ల్యూజే మరియు గుంతకల్లు పాత్రికేయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందించాలని గురువారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ రావు, సుబ్బరాయుడు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నియోజవర్గం అధ్యక్షులు మరియు పాత్రికేయుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రజ్యోతి జి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గుంతకల్లు ఏపీయూడబ్ల్యూజే మరియు పాత్రికేయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజుల మినహాయింపు 50శాతం జిల్లా కలెక్టర్ ఇవ్వాలని ఆదేశాలను జారీ చేశారు. అయితే గుంతకల్లు మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న పిల్లలకు 100 శాతం ఫీజు మినహాయించి పాఠశాలల యాజమాన్యాలు విలేకరులకు సహకరించి ఉచిత విద్య కోసం స్వచ్ఛందంగా విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షులు (బి ఆర్ కె) శ్రీనివాసులు, ప్రింట్ మీడియా మండల ప్రధాన కార్యదర్శి (ఆంధ్రపత్రిక) బి వెంకటరాముడు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి (టీవీ5) శివారెడ్డి, కోశాధికారి (ఆంధ్రజ్యోతి) రమేష్ రావు, ఉపాధ్యక్షులు (సూర్య) శశిధర్ ఆచారి, సీనియర్ పాత్రికేయులు (ఆంధ్రప్రభ) హరిగోపాలరావు, పాత్రికేయులు (ప్రజాతేజం) ఆనంద్ రావు, (స్వతంత్ర టీవీ)బోనాల ప్రకాష్, (ప్రైమ్9) కురబ హరి,( అక్షర టైమ్స్ టీవీ)గుమ్మనూరు హరి, (అక్షర భూమి) సుబ్బయ్య, (ఆంధ్రపత్రిక) రఘునాథ్ రెడ్డి, (ప్రజాటీవీ) రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున



తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని 30 వార్డు భగత్ సింగ్ నగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రం లో గురువారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులచే శాస్త్రోత్తకంగా అక్షరాభ్యాసం చేయించి సరస్వతి దేవి ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు పోష్టికాహారంతో పాటు మెరుగైన విద్యను అందించాలని అంగన్వాడి సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో పర్యటించిన జల శక్తి అభియాన్ కేంద్ర బృందం

▸ మొదటి పేజీ తరువాయి

నేరుగా పర్యవేక్షణ జరిపారు. తదనంతరం జేసీ నివాసంలో మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి ని కలిసి పట్టణంలో చేపడుతున్న జల పరిరక్షణ చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శివరామకృష్ణ, అసిస్టెంట్ ఇంజినీర్ సన్నితేజ, అసిస్టెంట్ ఇంజినీర్ ఏకనాథ్ పాల్గొన్నారు.

## రాయదుర్గం ప్రగతి నివేదిక విడుదల చేసిన స్పీకర్ అయ్యన్న



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాయదుర్గం నియోజకవర్గ ప్రగతి నివేదికను అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్లో వైజాగ్ సౌత్ ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిలతో కలసి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం విడుదల చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వము ఏర్పడి నేటికి ఏడాది పూర్తయిన విషయం విధితమే. ఈ సందర్భంగా తొలి యేడాది రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రత్యేక నివేదిక రూపొందించటం జరిగింది.నియోజకవర్గంలో కీలకమైన భైరవానితిప్ప ప్రాజెక్టుకు క్రిష్ణ జలాల తరలింపు ప్రాజెక్టు ప్రక్రియ వేగవంతం చేశారు. రాయదుర్గం రూరల్ మండల పరిధిలో ఆవులదట్ల బ్రాంచ్ కాలువ ద్వారా పది వేల ఎకరాలకు, మాల్యం బ్రాంచ్ కాలువ ద్వారా మరో 25వేల ఎకరాలకు నీరందించే పనులకు ముఖ్యమంత్రి చే ఆమోద ముద్ర వేయించుకున్నారు. ఉంతకల్లు రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి అనుమతులు పొందారు. 67చెరువులకు నీరందించే మరో పథకానికి నివేదికల తయారీ చేపట్టారు. 7500 మెగావాట్ల సామర్థ్యంతో సెంట్రల్ సబ్ స్టేషను ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీంతో రాయదుర్గం ప్రాంతంలో పలు విఖ్యాత సంస్థలు సోలార్ పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనున్నాయి. ఈప్రాంతంలో పరిశ్రమల యేర్పాటుపై పారిశ్రామిక వేత్తలతో ఇప్పటికే ప్రాథమిక చర్చలు నిర్వహించారు. ఇలా అనేక ప్రగతి పనులతో రాబోయే నాలుగేళ్లలో రాయదుర్గం నియోజకవర్గ రూపురేఖలు మార్చాలన్న పట్టుదలతో ఎమ్మెల్యే కాలవ అనేక కార్యక్రమాలు చేపట్టారు.



## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి పరిపాలన

### తల్లికి వందనం నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేసిన నాయకులు

కూడేరు మేజర్ న్యూస్: కూడేరులో కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా సూపర్ 6 పథకాలు లో బాగంగా తల్లికి వందనం పథకం ద్వార 1 వ తరగతి నుండి ఇంటర్ మిడియట్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి కి ఒక ఇంటిలో ఎంతమంది చదువుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్న వారి తల్లిదండ్రులు బ్యాంకు అకౌంట్లు లో డబ్బులు జమ చేస్తుండటం ఎంతో సంతోషకరమైన విషయముగా తల్లికి వందనం జరుగుతుంది. అందువల్ల కృతజ్ఞతతోమన రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు మన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్ర పటాలు కు పాలాభిషేకం చేసి..అనంతరం కేక్ కట్ చేసి టీడీపీ మండలనాయకులు కార్యకర్తలు మండల ప్రజలకు స్వీట్ పంపిణీ చేశారు, కూడేరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం





గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమములో భాగంగా గురువారం బెంచ్ కొట్టాల 1 మరియు 2, మస్తాన్ పీట 1 మరియు 2, కొత్తకొట్టాల 1, పోర్టర్ లైక్ 1 మరియు 2 అంగన్ వాడి కేంద్రముల యొక్క అంగన్వాడి వర్కర్లు వర్కర్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ భారతి ఆదేశాలు మేరకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము కౌన్సిలర్ విద్యారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమములో కౌన్సిలర్ మాట్లాడుతూ విద్య మన జీవితాలకు వెలుగు నిస్తుందని, ప్రతి ఒక్కరు అంగన్వాడికి పిల్లలను తప్పనిసరిగా పంపాలని, వారు అందించే ఆటపాటలతో విద్యను పొందాలని, సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీవర్కర్స్ సుభాషిణి, జూలిమ, సుంకులమ్మ, నాగమణి, చంద్రకళ, చిట్టికుమారి, హసీనా, జరీనా ఆయాలు, తల్లులు పాల్గొన్నారు. అలాగే హరిజనవాడ అంగన్వాడి సెంటర్ నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము జరిగింది. మూడు సంవత్సరాలు పిల్లలు అక్షరాభ్యాసం జరిపి మన అంగన్వాడి సెంటర్లలో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రేష్మ, సుశీల,హేమలత, సరోజ, పెద్దక్క, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# విద్యా దీవెన ద్వారా కిట్లు పంపిణీ

## గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గురువారం పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి విద్యా దీవెన ద్వారా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు మండలంలో 93 పాఠశాలలకు 10,453మంది విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్, డిక్షనరీ, బెల్ట్ కూడిన కిట్లను అందిస్తున్నామని, గురువారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పూన: ప్రారంభం అవ్వడం మరియు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజు ఇదే కావడం ఒక శుభ సూచకం అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా రంగంలో అనేక మార్పులను తీసుకురావడం జరుగుతుంది. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యం, డొక్కా సీతమ్మ పేరు మీద జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనాన్ని అమలు చేయడం. అదేవిధంగా త్వరలో విద్యార్థులందరికీ యూనిఫామ్ క్లాత్ రావాల్సి ఉన్నాయి వచ్చిన వెంటనే వారికి అందించి కుట్టు కూలీ ప్రభుత్వం నేరుగా తల్లుల అకౌంట్లోకి జమ చేయడం జరుగుతుంది. విద్యార్థుల హాజరును ప్రభుత్వ పాఠశాలలో పెంచడానికి వారికి ప్రోత్సాహంగా పదవ తరగతిలో అత్యధిక



మార్కులు వచ్చిన వారికి షైనింగ్ స్టార్స్ గా గుర్తించి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు ఆనందు, న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఎన్నికల హామీలు, సంక్షేమ పథకాల అమలే...

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

## తెదేపా విజయోత్సవ సంబరాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జగన్ ఐదేళ్ల పాలనలో అడుగడుగున విధ్వంసం సృష్టించి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని ఆర్థికంగా చిదిమేశారని, వైకాపా ప్రభుత్వంలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వానికి ఏడాది సమయం సరిపోయిందని తెదేపా పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, నాయకులు ప్యారం కేశవానంద, పార్టీ మండల కార్యదర్శి జింగడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. పెద్ద ఎత్తున హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి కవిత హోటల్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అక్కడ భారీ ఎత్తున ఏర్పాటుచేసిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటం వద్ద కేకు కోసే సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాదిలోనే విధ్వంసం నుంచి వికాసానికి అడుగులు పడ్డాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మంచినీటి సౌకర్యాలు మెరుగుపరిచేలా కేంద్ర పథకాలకు రాష్ట్ర నిధులు జమచేసి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు గుర్తు చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సామాజిక పింఛన్లు, ఉచిత సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు లాంటి అనేక పథకాలను అమలు చేస్తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడుద్దులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగులు పట్టిస్తున్నారని కొనియాడారు. త్వరలో అన్నదాత సుఖీభవ సాయాన్ని రైతులకు మూడు విడతల్లో చెల్లిస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు చొప్పున అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పెద్ద ఎత్తున తమ వంతు నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చాకలి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసు, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, నిమ్మల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, పాతపేట గోవిందు, ఈడిగ జగదీష్, మాజీ వార్డు సభ్యులు భాష, తాజుద్దీన్, శంకర సుదర్శన్, ఆమిద్యాల ఆనంద్, ఉప్పరు శీన, కురుబ రమేష్, పళ్ళ నరసింహులు, గంగమ్మ, అయిషా తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు స్టేట్ బ్యాంక్ వారు రైతులతో సమావేశం..



**కూడేరు మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు యందు స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కె సురేంద్ర కుమార్, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కే గోపికృష్ణ కూడేరు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల రైతులతో గురువారం స్టేట్ బ్యాంకు నందు క్రిసిరిన్ జాగ్రత్త స్వీర్ కార్యక్రమం పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, రైతులకు స్టేట్ బ్యాంకు నుండి వివిధ రకాల లోన్లు చేయడం జరుగుతుందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు, ఈ సందర్భంగా రైతులకు స్టేట్ బ్యాంకు నుండి లోన్లు అందుబాటులో ఉన్న స్కీములు,వ్యవసాయ పండ్లు మొక్కలు, క్రాప్ లోన్లు,కిసాన్ సమ్రిద్ధి రిన్,వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి,ముద్ర లోన్, పిఎంఎఫ్ఎంఈ, ఏ ఎఫ్ ఈ ఎల్,కోళ్ల ఫారాలు, పాలీ నెట్ టార్మింగ్,ఆస్తి ఆధారిత లోన్ మొదలగునవి రైతులకు బ్యాంకు నందు లోన్లు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ రైతులు సద్వినియోగం చేసుకొని స్టేట్ బ్యాంక్ నందు డిపాజిట్ చేసుకున్న రైతులకు బ్యాంకు సెక్యూరిటీ ఉంటుందని పలు రకాల బ్యాంకు నుండి సహాయ సహకారాలు రైతులకు తెలియజేశారు, ఈ సందర్భంగారైతులకు బ్యాంకు నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందుకుంటున్న ప్రజలకు బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సురేంద్ర కుమార్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్,గోపికృష్ణ, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. గురువారం పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూడేళ్లు పూర్తయిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు ఆహ్వానించి సామూహిక అక్షరాభ్యాసం చేశారు. చిన్నారుల తల్లిదండ్రులకు పౌష్టికాహారం, పరిశుభ్రత, పిల్లల బరువు, ఎత్తులు గురించి అవగాహన కల్పించారు. ఐదు ఏళ్ళు పూర్తి అయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, వారిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని వారి తల్లిదండ్రులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ విజయ కుమారి, పాఠశాల ఉపాధ్యాయురాలు నిర్మల, అంగన్వాడీ టీచర్లు యశోద, వరలక్ష్మి, చెన్నమ్మ, చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులందరు ఈకేవైసీ చేయించుకోవాలి.. ఏఓ అన్వేష్ కుమార్



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల వ్యాప్తంగా ఉన్న రైతన్నలు అన్నదాత సుఖీభవ కోసం ప్రతి రైతు కూడా వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రంలో ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ వస్తున్న రైతులతో పాటు ప్రతి రైతు కూడా అన్నదాత సుఖీభవ కోసం ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు. మండల వ్యాప్తంగా 8258 మంది రైతులు అర్హులుగా వున్నారని ఆయన తెలియజేశారు.

### గోడౌన్‌లోని రైతుల ధాన్యాన్ని తాకట్టు పెట్టి

# రూ.11కోట్లతో మోసం

### లబోదిబో మంటున్న రైతన్నలు

### కేసీఎన్ఆర్ ఫంక్షన్ హాలు, గోడానికి తాళాలు వేసిన రైతన్నలు

### న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని వేర్హౌస్ గోడౌన్ లో రైతులు పెట్టిన వరి ధాన్యాన్ని రైతులకు తెలియకుండా రైతుల పాసు పుస్తకాలతో వేర్హౌస్ గోడౌన్ యజమాని నరేంద్ర రెడ్డి బ్యాంకులో 11 కోట్ల రూపాయలు లోను తీసుకుని ఉడాయించడంతో రైతులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు రామ్మోహన్ రెడ్డి కేశవరెడ్డి తదితరులు మాట్లాడుతూ కనేకల్ మండల కేంద్రంలోని గోడౌన్ నందు 42 మంది రైతులు పండించిన పంటను దాచుకున్నారు. గోడౌన్ యజమాని నరేంద్ర రెడ్డి రైతుల పాసుపుస్తకాలు జిరాక్స్లు తీసుకొని బొమ్మనహాళ్ కర్ణాటక బ్యాంకు మరియు కనేకల్లు యూనియన్ బ్యాంకులో గత ఏడేండ్ల క్రితం 11 కోట్లకు తాకట్టుపెట్టి డబ్బులు తీసుకొని ఉడాయించాడని తెలిపారు. మాకు న్యాయం చేసి మా డబ్బులు మాకు ఇచ్చేలా చూడాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మా పేరు మీద అన్యాయంగా తీసుకున్న 11 కోట్ల రూపాయలకు ఏ ఒక్క రూపాయి కూడా బ్యాంకు వాళ్లకు చెల్లించకుండా ఉండడంతో బ్యాంకుల్లో 42మంది రైతులకు ఏ లోన్లు ఇవ్వడం లేదని అన్నారు. అలాగే తమ పిల్లలకు ఉన్నత వృద్ధులకు వెళ్లాలంటే ఎడ్యుకేషన్ లోన్లు కూడా సివిల్ స్కోర్ పడిపోవడంతో ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఆగ్రహించిన రైతులు కెసిఆర్ కళ్యాణ మండపానికి మరియు గోడౌన్ కి తాళాలు వేశామన్నారు. అధికారులు స్పందించి 42మంది రైతుల వద్ద రైతులకు తెలియకుండా మోసం చేసి కాల్ చేసిన 11 కోట్ల రూపాయలను బ్యాంకర్లకు చెల్లించి మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ని 42 రైతులు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రామ్మోహన్ రెడ్డి, కేశవరెడ్డి, నాగిరెడ్డి, గాంధీ, చంద్రమోహన్ రెడ్డి, శర్మాస్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్ ప్రారంభోత్సవం



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దండు వారి పల్లి గ్రామ పంచా యతీ ఏడావులపర్తి గ్రామం లో ఉపాధి హామీ పథకం కింద లబ్దిదా రురాలు సుదర్శన్ రెడ్డి నిర్మించు కున్న పశువుల షెడ్ ను ఎంపీపీ దాసరి సునీత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పాడి పరిశ్రమని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో పశువులు గొర్రెలు షెడ్లను నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు ఆదినారాయణ, ఏపీవో సుజాత, ఈసి శివరామకృష్ణ, స్థానిక తెలుగుదేశం నాయకులు బుల్లె నారాయణస్వామి లబ్ధిదారులు టెక్నికల్ అసిస్టెంట్ అలివేలమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు పోయినవి

అనంతపురం జిల్లా అనంతపురం రూరల్ మండలం కాట్నే కాలువ గ్రామానికి చెందిన హెచ్. కాటమయ్య తండ్రి హెచ్. బాలపెద్దన్నకు సంబంధించిన ఫ్లాటు డాక్యుమెంట్ నెంబర్ **2066/2016** సంవత్సరంలో అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేయబడినది. అయితే హక్కుదారునిగా ఉన్న లింక్ డాక్యుమెంట్ నెంబర్ **322/2007** సంబంధించిన డాక్యుమెంట్ కనపడలేదు. సంబంధిత డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది మొబైల్ నెంబర్లు : **9912655157, 9912761996**కు తెలియజేయగలరు.



# బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే

**ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి..**

**విద్యార్థులతో సమగ్ర శిక్ష ఏపీసి శైలజ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందించే ప్రతి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ పేర్కొన్నారు. నగరంలోని రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్లో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ ప్రారంభించారు. విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసి వాటి నాణ్యత గురించి విద్యార్థులను అడిగారు. ఈ సందర్భంగా ఏపీసి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి విద్యార్థి మీద వేలాది రూపాయలు ఖర్చు చేసి నాణ్యమైన కిట్లను అందిస్తోందన్నారు. అంతేకాకుండా పాఠశాలల్లో పోషకాలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఆర్థిక వెన్నుదన్ను కోసం తల్లికి వందనం లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి పాటుపడుతోందని చెప్పారు. అయితే విద్యార్థులు ఈ అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈవోలు వెంకటస్వామి, సరితా రాణి, ప్రధానోపాధ్యాయులు రేణుక, ఏపీవో నారాయణస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మా భూమిని ఇప్పించి న్యాయం చేయండి...

**మీడియా ఎదుట బాధితులు వేడుకోలు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరు సర్వే నెంబర్ 314లో 20 ఎకరాలు, 354 లో 18.18 ఎకరాల తమ భూమిని పల్లె రఘునాథరెడ్డి నుంచి ఇప్పించాలని ఆలమూరుకు చెందిన సుబ్బరాయుడు, పెద్దన్న, నారాయణస్వామి, రామకృష్ణ పుష్పలత, నాగేంద్ర పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1976 నుంచి సాగులో ఉన్న తమ భూమిని 2017లో పల్లె రఘునాథరెడ్డి అనుచరులు దౌర్జన్యంగా బెదిరించి ఆన్‌లైన్‌లో వారి పేర్లు నమోదు చేసుకొని భూమిని లాక్కున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేయడంతో.. 2023లో అప్పటి ఆర్డీవో ఈ భూమి తమకే చెందుతుందని చెప్పారన్నారు. కానీ అధికారంతో తమ భూమిలోకి వారు రానివ్వడం లేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించితమ భూమిని ఇప్పించాలనివారుమీడియా ఎదుట వేడుకున్నారు.

# నేటి నుంచి అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

సాయంత్రం 4 గంటల నుండి స్వామివారికి శేషతల్ప అలంకారములో



పవిత్ర దర్శనము, అర్చనలు రాత్రి 10గంటల నుండి వైభవోపేతముగా పురువీదుల గుండా శ్రీ ఎర్రితాత ప్రభోత్సవము ఊరేగింపు, 15వ తేదీ జ్యేష్ఠ బహుళ చవితి ఆదివారం ఉషః పరుష ఉదయం అభిషేకం, అర్చనలు, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం 5 గంటల నుండి స్వామివారికి "ఛత్ర ప్రభ అలంకారము" అర్చనలు ఉషః పరుష, రాత్రి 8 గంటలకు శ్రీ మంజునాథ, శ్రీ ఆగులూరేశ్వర, శ్రీ ఆంజనేయ, శ్రీ మారెమ్మ దేవతా భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ శ్రీ ఎర్రితాత కోలాట బృందం"చే కోలాట కార్యక్రమంలు నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం నుండి ఆదివారం వరకు జాతర ఉండునని కావున శ్రీ ఎర్రితాత భక్తులు అధిక సంఖ్యలో జాతరలో పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలిపారు.

# తప్పులు లేని ఓటరు జాబితాకై సహకరించండి

**రాజకీయపార్టీల సమావేశంలో ఈఆర్ఓ రవిశంకర్ రెడ్డి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** వచ్చే ఏడాదిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయడానికి యంత్రాంగం కృషి చేస్తోంది. అందుకు మీరు కూడా సహకారం అందించాలని రాజకీయ పార్టీల నాయకులకు ఎలెక్టరోల్ రిటర్నింగ్ ఆఫీసర్(ఈఆర్ఓ) ఎన్. రవిశంకర్ రెడ్డి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు జాబితా సవరణలు, మార్పులు చేర్పులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం 6 ఇచ్చిన నూతన ఓటర్ల పరిశీలనకు వెళ్లిన బీఎల్ఎలు స్థానికంగా ఫోటోలు తీసి కొత్త ఓటరుగా నమోదు చేస్తున్నారని తెలిపారు. కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ప్రతి నెలా 200 వరకు కొత్త ఓటర్లు పేర్ల నమోదుకు ఫారం 6 అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఫారం 6 కోసం ఇచ్చిన ధరఖాస్తులు 71, ఫారం 7 కోసం ఇచ్చిన ధరఖాస్తులు 11, ఫారం 8 కోసం ఇచ్చిన ధరఖాస్తులు 130 పెండింగులో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ ధరఖాస్తులు బీఎల్ఎలు విచారించి సక్రమంగా ఉంటే మార్పులు, చేర్పులు చేస్తారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులందరూ ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. నివాసానికి పోలింగ్ బూత్ 2 కి.మీ దూరంలో ఉంటే, సమీపంలో ఉన్న పోలింగ్ బూత్ కు పేర్లు మార్పులు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషనర్ కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం, గుమ్మగట్ట తహసీల్దార్లు నాగరాజు, శ్రీనివాసులు, బొమ్మనహాళ్ డీటీ శ్యాంరాయ్, మున్సిపల్ టీపీఎస్ మురళీ మోహన్, ఈడీటీ సుజాత, వైస్సార్సీపీ టౌన్ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, టీడీపీ టౌన్ కన్వీనర్ పసుపులేటి నాగరాజు, బీఎస్పీ ఉలుగప్ప, సీపీఐ దురుగప్ప, కొట్రేష్, సీపీఎం బంగి శివ తదితరులు పాల్గొన్నారు.

# అధికార "దర్పం"

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం విద్యుత్ శాఖలో ఈ వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా మారింది. కనీస గౌరవం లేకుండా క్షేత్రస్థాయిలో అత్యంత కీలకంగా వ్యవహరించే సిబ్బందిని ఇలా కింద కూర్చోబెట్టి వారికి విద్యా బుద్ధులు నేర్పినట్లుగా ఏదో తమకు రాజరికం అనుభవించే స్థాయి తమదని ఉన్నతాధికారులు వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అత్యంత కీలకమైన కళ్యాణదుర్గం నియోజకవర్గంల కుందుర్పి మండల కేంద్రంలో అత్యంత కీలకమైన శాఖ విద్యుత్ శాఖలో ఇలాంటి పరిస్థితి ఉందా అని తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు వ్యవహరించిన తీరుపై ఇటు ఉద్యోగులు అటు సిబ్బంది కనీసం తమకు అందించే గౌరవం ఇదేనా అంటూ వారు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ ఉద్యోగులకు సిబ్బందికి అండగా నిలవాల్సిన ఆ విద్యుత్ శాఖకు సంబంధించిన ఉద్యోగ సంఘాలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం సంబంధిత ఉన్నతాధికారుల తమ అహంకార ధోరణి ప్రధాన కారణం అని దానికోసమే వారు ఇంతటి దిగజారుడుతనంతో వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోనూ విద్యుత్



శాఖకు సంబంధించి ఓ ఉన్నతాధికారిని ఉద్యోగులు సిబ్బందిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన వైనం మరువకముందే అంతకంటే దౌర్భాగ్యమైన ఇలాంటి పరిస్థితిపై ఉద్యోగులు సిబ్బంది తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

తమ ఉద్యోగ స్థాయి కింది స్థాయి కావచ్చు కానీ అధికారులు పైన కూర్చొని తమను కింద కూర్చోబెట్టడం ఏమిటని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఏకంగా తమ రాజరిక అనుభవం అన్నట్లుగా వారు భావిస్తుంటే కిందిస్థాయి ఉద్యోగులు ఇంతటి దిగజారుడు వ్యవహారం విద్యుత్ శాఖలో ఉందంటే తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వ్యవహారాన్ని రూపుమాపేం దుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనలో అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట

**మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతోనే మండలాభివృద్ధి**

**- టిడిపి మండల నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావడంతో బెలుగుప్ప గ్రామంలో మండల టిడిపి నాయకులు ఎన్టీఆర్ సర్కిల్ లో సంబరాలు జరుపుకున్నారు. ముందుగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, ప్రత్యేకంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలతో ఉన్న బ్యానర్‌కు పాలాభిషేకం నిర్వహించి సంబరాలు చేసుకున్నారు అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలంలో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందించామని, మంత్రి కేశవ్ చొరవతో బుదిగుమ్మ బ్రిడ్జి నిర్మాణానికి 91కోట్లు, ఉపాధి హామీ నిధులతో విరుపాపల్లి నుంచి కోనాపురం రోడ్డు నిర్మాణం రెండు కోట్లు, బుదిగుమ్మ నుంచి రామ సాగరం క్రాస్ రెండు కోట్లు, కాలువపల్లి నుంచి కోనంపల్లి క్రాస్ వరకు 1.5 కోట్లు, నాబార్డ్ నిధులతో ఆవులన్న గ్రామం నుంచి కళ్యాణ దుర్గం ప్రధాన రహదారి వరకు 85 లక్షలతో తారు రోడ్డుకు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలుస్తారని, అలాగే మండల



వ్యాప్తంగా మూడున్నర కోట్లతో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని, మంత్రి కేశవ్ అభివృద్ధి 2024 ముందు 2024 తర్వాత అనే విధంగా పరిపాలన చేస్తున్నారని అలాగే ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న విద్యార్థులు తల్లులకు గురువారం కూటమి ప్రభుత్వం శుభవార్త అందించిందని 12వ తేదీ గురువారం తల్లికి వందనం పథకం అమలు చేశారని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలను మండల నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామ ప్రజలకు తెలియజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, సర్పంచ్ రామ్మోహన్, మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి, నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, వెంకట నాయుడు, నాయకులు వెంకట్రాంరెడ్డి, విజయ్, ధనంజయ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్లు పంపిణీ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని పూలచెర్ల గ్రామం జెడ్ పి హెచ్ పాఠశాల నందు గురువారం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్ల ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ మరియు ఆ పాఠశాల చైర్మన్ రవి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బషీర్ అహమ్మద్ మాట్లాడుతూ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు తమ పాఠశాల సమయాల్లో సమయాన్ని వృధా చేయకుండా శ్రద్ధతో




ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగేలా పునాదులు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు నరేష్, లక్ష్మి రెడ్డి, గురు, మంజునాథ్, నల్లంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## – టీడీపీ నాయకులు కిరణ్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా అమ్మలందరికీ కానుకగా "తల్లికి వందనం" అమలు చేయనున్నారు. కూటమి ప్రభుత్వం మరొకసారి పేదల ప్రభుత్వమని నిరూపించుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని టిడిపి నాయకులు కిరణ్ అన్నారు. గురువారం అనంతసాగర్ కాలనీలో తల్లివందనం పథకం ప్రారంభోత్సవం సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లోఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇవ్వనున్నారు. 67,27,164 మంది విద్యార్థుల తల్లులు ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేయనుంది ప్రభుత్వం.1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్టియర్లో చేరే విద్యార్థులకు కూడా "తల్లికి వందనం"కూటం ప్రభుత్వం ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్,మనోజ్, కుళ్లాయప్ప, రాజేంద్ర, రాజేశ్వరి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన ఆర్డీవో



కదిరి మేజర్ న్యూస్: ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పోస్టర్లను గురువారం కదిరి ఆర్డీవో వి ఎస్ ఎస్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బాల కార్మిక చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం, వారిచేత పనులు చేయించడం నేరమని, జై జై యాక్ట్ మేరకు ప్రమాదకర ప్రదేశాలలో పిల్లలచే పనులు చేయించడం వల్ల చట్టరీత్యా నేరమన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాలలను పనిచేసే వాతావరణం కాదు.. చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ కోఆర్డినేటర్ ఎల్లప్ప, సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌పై అవగాహన



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ పరిధిలోని పట్నం, చిప్పలమడుగు పంచాయతీలలో గురువారం రైతులకు కెవికె రెడ్డిపల్లి శాస్త్రవేత్త జిటి మాధవి న్యూఢిల్లీ వారి సహకారంతో విక సిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడు తూ రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ రకాల పథకాల ను వివరించారు. ప్రతి రైతు తన భూములకు సంబంధించి భూసార పరీక్షలు చేయించుకో వాలన్నారు. అలాగే రైతులకు ఐ సి హెచ్ డాష్ 5 ఐదు మందికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించిన. రైతులకు పంటల సాగుపై వారు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , వ్యవసాయ శాఖ సిబ్బంది, జనజాగృతి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విత్తన వేరుశనగ పంపిణీ



కదిరి రూరల్,మేజర్ న్యూస్ :ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని కె బ్రాహ్మ ణపల్లి గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ఆవరణం నందు ఎంపీడీవో పోలప్ప రైతులకు విత్తన వేరుశనగను పంపిణీ చేశారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు ప్రభుత్వం సబ్సిడీ తో విత్తన కాయలను అందజేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంటలు సాగు చేసుకోవాలని ఎంపీడీవో సూచిం చారు. ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రతాప్ నాయక్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# సన్న బియ్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభం



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల పరిధిలోని పులమతి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో గురువారం భాగంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం ను ఎస్ఎంసి చైర్మన్ నరసింహా మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ప్రారంభించారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు పంపిణీ చేసి బియ్యం నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల చైర్మన్ గా సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహప్ప, అశ్వర్థ నారాయణ ,రవీంద్ర ,రామాంజి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం : ఎమ్మెల్యే



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర గురు వారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే పల్లె సింధూర మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిం దన్నారు. వైసిపి ప్రభుత్వం చెసిన అప్పుల భారం నుంచి కూటమి ప్రభుత్వం బయట పడి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోం దన్నారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో రూ 3000 లు ఉన్న పించన్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ 4000లకు పెంచి ప్రతి నెల సూర్యుడు అస్తమించేలోగా పేదలకు అందజేస్తోం దని తెలిపారు.మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచి తంగా అందజే స్తోందని అన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా 16,346 టీచర్ పోస్టులను భర్తీ చేపడుతోందని పేర్కొన్నారు . ఈరోజు తల్లికి వందనం పథకం ద్వారా తల్లి ఖాతాలో రూ 15 వేలు జమ చేసినట్లు తెలిపారు. ఈ నెల 21 న అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో రూ.7వేలు ప్రభుత్వం జమ చేయనున్నట్లు పేర్కొ న్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో జగన్‌మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందన్నారు. చంద్రబాబునాయుడు నాయక త్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం , అభివృద్ధి రెండు కళ్లు లాగా అమలు చేస్తోందన్నారు.

# చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం : సీడిపిఓ



కదిరి, మేజర్ న్యూస్ :చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం అంది వ్వడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని కదిరి సిడిపిఓ రాధిక పేర్కొన్నారు.గురువారం గొల్లమ్మ మండపం సెక్టార్ పరిధిలోని కుటాగుళ్ల అంగన్వాడి కేంద్రం -2 లో అక్షరా భ్యాసం, అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీడిపిఓ రాధిక మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగ న్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఆటపా టలతో కూడిన విద్యను అందించ డమే కాకుండా వారికి పౌష్టికాహారం అందించి ఆరోగ్య రీత్యా ఇలాం టి సమస్యలు తలెత్తకుండా చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా విద్య పట్ల ఆసక్తి, బడికి వెళ్లాలని ఆలోచన కలిగించి చిన్నారులు విద్య పట్ల ఆసక్తిని, ఆలోచనలను కలిగించి ముందస్తుగా చిన్నారులను బడికి వెళ్ళేందుకు మానసి కంగా సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఇదే సందర్భంలో పౌష్టికాహారం అంది వ్వడం వలన ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా చిన్నారులలో వ్యాధి నిరోధక శక్తి పెంచి ఆరోగ్యంగా ఉండే విధంగా అంగన్వాడీ కేంద్రాలు సహాయప డతాయని సిడిపిఓ తెలిపారు. ఈ మేరకు అనేక విషయాలను తెలియజేస్తూ గ్రామం లో బడిబాట ర్యాలీ సైతం నిర్వహించారు. అనంతరం అంగన్వా డీ కేంద్రంలో పలువురు చిన్నా రులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూప ర్వైజర్లు లక్ష్మి, మమత , నిహారిక, మమత, ఇందిరా అంగన్వాడి కార్యకర్తలు రామలక్ష్మి, లక్ష్మి ,సుజాత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# చిలమత్తూరులో కూటమి నాయకుల సంబరాలు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా చిలమత్తూరు మండల కేంద్రంలో టీడీపీ, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు కలిసి సంబరాలు నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు తినుపించు కొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లో రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. చిలమత్తూరు మండలాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి జనసేన పార్టీ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు, చిలమత్తూరు జనసేన పార్టీ కన్వీనర్ చిన్న ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఏవి రమణ, మండల కమిటీ సభ్యులు లక్ష్మణ్ మూర్తి, ఆంజనేయులు, వెంకటాద్రి, జగదీష్, సోము, రమేష్ రెడ్డి, శివ కుమార్, శినప్ప, అరుణ్, టీడీపి, సీనియర్ అంజినప్ప, బేకరీ గంగాధర్ గౌరి శంకర్, లక్ష్మీనారాయణ యాదవ్, తిప్పారెడ్డి, శ్రీదేవి, చేన్నమ్మ, లక్ష్మిదేవి, వి. చంద్ర కృష్ణమూర్తి, రాజు, నాగేంద్ర, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# సోలార్ ప్లాంట్ ఏర్పాటు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని గంగోత్రి వాటర్ ప్లాంట్ పై 35 కె డబ్ల్యూ ఎస్ సోలార్ పవర్ ప్లాంట్ ను కదిరి డివిజన్ ఏఈ చిన్ని కృష్ణ ప్రారంభించడం జరిగింది. ఏఈ మాట్లాడుతూ పరిశ్రమలు, వాణిజ్య సముదాయం పై సోలార్ వేసుకోవడం ద్వారా లక్షలు, వేలలో వచ్చే విద్యుత్ బిల్ ను తొంభై శాతం ఆదా చేసుకోవచ్చన్నారు. అలాగే పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ వేసుకోవడం ద్వారా 78000 లు సబ్సిడీ వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి మండలం ఏఈ చిన్ని కృష్ణ, జేఈ లిఖిత్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ సురేష్, వెండర్స్ ఎల్ ఎస్ అల్లాబకాశ్,షాబాజ్ పాల్గొన్నారు.

# దోమల నివారణకు హాస్టల్స్ లో ముందస్తు చర్యలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాబోవు వర్షాకాల సీజన్ ను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని కేజీబీవీ, సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ హాస్టల్స్ లో దోమల నివారణకై ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం మిలాథియన్ డబ్ల్యుడీపీ25 అనే మందును పిచికారి చేయించినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ వెంకటలక్ష్మి ,శానిటేషన్ సెక్రెటరీ నరేష్, ఆరోగ్య సహాయకులు ఎర్రిస్వామి, సూర్యనారాయణ, శివశంకర్, రవిశంకర్, రఘు, మురళి, సుధాకర్ రెడ్డి, వెంకటరెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

**-పాఠశాల ప్రారంభం దశలోనే విద్యార్థులకు కిట్లు పంపిణీ**
**-మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కొత్తపేట ప్రభుత్వ బాలికల హైస్కూల్లో ఈరోజు పాఠశాల పునఃప్రారంభ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర పథకం కింద విద్యార్థులకు కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద ఈ పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాసౌకర్యాలను అందిస్తోందన్నారు. ఇది విద్యా రంగాన్ని నూతన దిశగా తీసుకెళ్తుంది అని పేర్కొన్నారు. ఈ పథకం కింద విద్యార్థులకు యూనిఫార్మ్, స్కూల్ బ్యాగులు, బూట్లు, సాక్సులు, బెల్ట్, టై, నోట్‌బుక్స్, డిక్షనరీలు, అదనంగా, మధ్యాహ్న భోజన పథకం కింద ఇకపై విద్యార్థులకు సన్నబియ్యం తో తయారైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రారంభ దశలోనే విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీ చేయడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. పాఠశాల ప్రారంభాన్ని ఈ విధంగా ప్రత్యేకంగా నిర్వహించడం ద్వారా, విద్యార్థుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ వైపు నుండి గల నిబద్ధత స్పష్టమవుతుంది. సేవలోనే శ్రేష్ఠత %-% విద్యలోనే వికాసం అనే విధానంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలపరిచి, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వరి దేవి, ఎంఈఓ2 గోపాల్ నాయక్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, కోటిరెడ్డి రాజా రెడ్డి, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం

**-చంద్రబాబు నాయకత్వంలో**
**రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోంది**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణం గాంధీనగర్లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన డైరెక్టర్ కమతం కాటమయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలన-స్వర్ణాంధ్ర లక్ష్యంగా రాష్ట్రం ముందుకు వెళుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర్, ఫణి కుమార్, రాళ్లపల్లి షరీఫ్, సనత్ కుమార్, గరుగు వెంగప్ప, బొట్టు కిష్ట, పల్లపు రవి, ఐ టి డి పి రామకృష్ణ, జింకల రాజన్న, పలువురు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## వేరుశనక్కాయలు పంపిణీ



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండలం లోని ఎం అగ్రహారం గ్రామంలో గురువారం ఆర్ బి కే నందు వేరుశెనక్కాయలు పంపిణీ చేయడం జరిగింది. టిడిపి ముఖ్య నాయకులు బి లక్ష్మన్న ఎన్ నాగార్జున కే శివయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అలాగే తాడిమర్రి ఐబీకే కేంద్రంలోకూటమి నాయకులు పాల్గొని వేరుశనగ కాయలు పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం యువ నాయకుడు వినోద్ కుమార్. పక్కీ రా రెడ్డి .రవీంద్రారెడ్డి రమణారెడ్డి పక్కీరా రెడ్డి రామచంద్రారెడ్డి బిజెపి నాయకులు దేవర రాము వెల్లే చంద్రమోహన్ రైతులు అధికారులు పాల్గొనగా తాడిమర్రి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## రోగులకు సేవ చేయుటలోనే సంతోషం

**- యువర్స్ ఫౌండేషన్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రోగులకు సేవ చేయుటలోనే సంతోషం కలగని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ యువర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తిని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై కే శ్రీనివాసులు కోటేశ్వరరావు జయంతి, వినోద్, రంగన్న, వెంకటా, వెంకటేష్, కెతా లోకేష్, గరే రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించండి

**- హెడ్మాస్టర్ ఉమాపతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని హెడ్మాస్టర్ ఉమాపతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శాంతినగర్ మున్సిపల్ హైస్కూల్లో ప్రార్థన సమయంలో నూతనంగా చేరిన వారు విద్యార్థులకు పరిచయం చేస్తూ విద్య యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతినగర్లో నివాసముంటున్న తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇదే పాఠశాలలో కొనసాగించేలా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి తల్లికి వందనంతో పాటు వివిధ ప్రభుత్వం చేత తీసుకొనబడేటువంటి సహకారాలు అన్నీ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చేకూరుతాయని తెలిపారు.

## విమాన ప్రమాదం మాటలకందని విషాదం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అహ్మదాబాద్ నుండి లండన్ బయలుదేరిన విమానం కొద్ది నిమిషాల్లోనే ఘోర ప్రమాదానికి గురికావడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని జనసేన జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్ అన్నారు. ఈ ప్రమాదం మాటలకందని విషాదమని , ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు జనసేన పార్టీ తరపున తమ సంపూర్ణ సానుభూతి తెలియజేస్తున్నట్లు బళ్లారి అనిల్ కుమార్ తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థించారు.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా గోరంట్ల మండలం, మందలపల్లి సెక్టార్ భూచేపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 3 సంవత్సరాలు నిండిన పిల్లలను వారి తల్లులను అంగన్వాడి సెంటర్ కు ఆహ్వానించి, సెంటర్ నందు సరస్వతి పూజ కార్యక్రమం మరియు పిల్లలందరికీ అక్షరాభ్యాసం నిర్వహించడమైనది. అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లీలావతమ్మ, అరుణ, భాగ్యమ్మ, సాలెమ్మ, తల్లులు, పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యోగా కార్యక్రమం వల్లే సెంటర్ బంద్ చేయాల్సి వచ్చింది

**-అంగన్వాడి టీచర్, ఆయా**

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** యోగ కార్యక్రమం వల్ల బుధవారం అంగన్వాడి సెంటర్ బంద్ చేయాల్సి వచ్చిందని శాంతినగర్ చెందిన అంగన్వాడి టీచర్ సరస్వతి ఆయా లలిత పేర్కొన్నారు. బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ యోగ కార్యక్రమా న్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడంతో ఆయా లలిత తో పాటు తాను కూడా ఆ కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో నే మా సెంటర్ కు వెళ్లలేకపోయామని అంగన్వాడి వర్కర్ చెలిమి సరస్వతి పేర్కొన్నారు. అయితే సెంటర్ ను కావాలని బంద్ చేసే ఉద్దేశం మాలో ఎకోశానా లేదని ఆమె పేర్కొన్నారు. అయితే కావాలనే కొందరు తమపై తప్పుడు ఫిర్యాదులు అందజేయడం బాధాకరమన్నారు.

## కూటమి నాయకుల సంబరాలు



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు లో గౌరవనీ యులు శాసన సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు కూటమి నాయకులు గురువారం తెలుగుదేశం ప్రజా పాలనకు నాంది పలికిన శుభదినం సందర్భంగా మండల నాయకులు మరియు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిసంబరాలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు రామూర్తి నాయుడు, , మాజీ ఎంపీపీ పరందామా యాదవ్, కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, బ్రహ్మ, గుర్రం శ్రీనివాసులు విశ్వనాథ్, పూజారి హక్కులప్ప పేపర్ శ్రీనివాసులు చిత్తరంజన్ వడ్డే సుబ్బు,తదితర ముఖ్య,నాయకులు వివిధ అనుబంధ కమిటీ నాయకులు,యువత పాల్గొని సంబరాలను ఘనంగా చేసుకోవడం జరిగింది

## సుపరిపాలనలో తొలి అడుగు

**ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు...**

**మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, విశ్వనాథ్**



**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా మండల కేంద్రంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా సంబరాలు నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగుగా ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని రామగిరి మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు రాప్తాడు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ పేర్కొన్నారు. గురువారం రామగిరి లోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో రాప్తాడు అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది అని పేరూరు డ్యామ్ పునర్నిర్వహణ, వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, మెగా డీఎస్సీ ఇవ్వడం, రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది, అలాగే తల్లికి వందనం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమాన్ని వర్తింపజేయడం చాలా ఆనందదాయక విషయమని వారు ఈ సందర్భంగా తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుండగా ఏడాదిలోపులే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందజేసేలా ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే వైసీపీ నాయకులు అభివృద్ధిని అసత్య ప్రచారంగా చేస్తున్నారని ఈ సందర్భంగా వారు వాపోయారు. సుపరిపాలనకు ఏడాది సందర్భంగా కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

## అమ్మకు వందనం అంటూ మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం
### – కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ గాంధీ విమర్శ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నయవంచన మరోసారి తేట తెల మైందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షులు మోహన్ గాంధీ విమర్శించారు. గురు వారం రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం పేరిట జమ చేస్తుందని ముఖ్య మంత్రి చంద్రబాబు నుండి కింది స్థాయి కార్యకర్త వరకు ఊదరగొట్టారని తీరా చూస్తే నిధులు జమ చేయకుండా మోసగించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో నీకు 15000.. నీకు 15000 అంటూ టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారంలో ప్రచారం చేశారని, ప్రస్తుతం 13 వేల తో సరి పెట్టిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుందంటూ విమర్శించారు. తల్లికి వందనం కాదు.. తల్లులకు నయ వంచన చేసిన పథకం ఇది అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య 87 లక్షల కు పైగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 67 లక్షలకు పైగా మాత్రమే ప్రకటించడం దారుణం అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రం లోని ప్రతి విద్యార్థికి 15వేలు చొప్పున ఇవ్వాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందో ళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తిపై సంబరాలు



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా లేపాక్షి మండల కేంద్రంలో గురువా రం టీడీపీ లేపాక్షి మండల అధ్యక్షులు అధ్యక్షులు అభిలాష్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మొదటగా టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతర కూటమి నాయకులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అగళిలో ప్రభుత్వ విజయోత్సవ సంబరాలు



ఆగళి మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో గురువారం అగళి లో సుమారు 500 మంది టిడిపి నాయకులు కార్యకర్తల తో కలసి మొదటి సంవత్సరం విజయోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం ముందు జడ్పిటిసి ఉమేష్ కేక్ కట్ చేసి, టపాకాయలు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామం పురవీధుల గుండా టిడిపి నాయకులు కార్యకర్తలు వందలాదిమంది జెండాలు పట్టుకొని ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా నడిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివ రాములు, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు చెంచు యాదవ్, కమ్మరి శివన్న,మాజీ సర్పంచ్ రవికుమార్, టిపుడి రాజన్న, ఎంపీటీసీ నాగోజి, శివరామరాజు, డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన బిజెపి నాయకులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన శివప్రసాద్ రెడ్డి ని గురువారం బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఎంపీడీవోకు దృశ్యాలు వ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, జిల్లా యువ మోర్చా కార్యదర్శి నరేష్ బాబు, లీలావతి, వెంకట లక్ష్మి ,వెంకటేష్, సతీష్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం



కదిరి, మేజర్ న్యూస్ :అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమా న్ని సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు సూపర్వైజర్ మమతలు తెలిపారు. గురు వారం పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపాన ఉన్న అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా సూపర్వైజర్ మమత మాట్లాడుతూ మూడు సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని, ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నా రులకు పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఏడాది పాలన పూర్తిపై తెలుగు తమ్ముళ్ల సంబరాలు



తలుపుల, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకోవడంపై గురువారం మండల కేంద్రంలోని స్థానిక మూడు రోడ్ల కూడలిలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ముందుగా కేకులు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ కూటిని ప్రభుత్వం ఏర్పడి ఏడాది లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జరిగిందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే మొదటి సంతకం డీఎస్సీ పై పెట్టి నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి ప్రతి నెల 1 తేదీ ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నేడు తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరికి 15 వేలు తల్లి ఖాతా లో జమ చేయడం జరుగుతుందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పే ల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న సన్నని బియ్యాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ముబారక్, కో కన్వీనర్ రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, వీర భార్గవ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి,శంకర, కొమ్మర శ్రీనివాసులు, దేరంగుల గంగరాజు, డాక్టర్ గౌస్ మొద్దీన్, అజంతుల్లా, గోపాల్, రత్నమయ్య, శ్రీరామ్ రెడ్డి,నాగేంద్ర గౌడ్, రాధాకృష్ణ, నరసింహులు, హరి, నారాయణ, పార్థసారథి టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కూటమి ప్రభుత్వ విజయోత్సవం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం తనకల్లు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో, కొక్కంటి క్రాస్ లలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భం గా కూటమి నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించా రు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది సుపరిపాలన లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా దేశంలో ఎక్కడ లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ 4000 రూపా యలు అందించడం, దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, పేదలకు పిడికెడు అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం, తల్లికి వందనం ఎస్సీ ఎస్టీ బీసీల అభ్యున్నతికి సబ్సిడీ లోన్లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ, సోంపాలెం నాగభూషణం, బుగిడే గోవిందు, మధుకర్ నాయుడు, ఉత్తన్న నాయకు, శ్రీ రాములు నాయక్, మల్లెపూల రవి, మాజీ ఎంపిటిసి రమణయ్య, వార్డు మెంబర్ దామోదర, వంక పల్లి నారాయణ రెడ్డి, చిన్నప్ప, ఓబులేసు శ్రీనివా సులు, మైనార్టీ నాయకులు, రెడ్డి ఖాన్, పకీర్ సాబ్, చంద్రప్ప, రమణ, కుళ్లాయప్ప, జిల్లా రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదుగూరులో టిబి ముక్త్ భారత్ క్యాంపెయిన్




అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హేమావతి పి హెచ్ సి పరిధిలో గల ఉదుగూరు గ్రామంలో హేమావతి పిహెచ్సి డాక్టర్ భార్గవ్, టిబి సూపర్వైజర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఇంటెన్సి ఫైడ్ టి బి ముక్త్ భారత్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ మ్ రక్షిత, ఎంఎల్ హెచ్పి పవిత్ర , ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



పరిగి మేజర్ న్యూస్:వేసవి సెలవులు ముగిశా యి. బడులు తెరుచు కున్నాయి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం.ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల నుండి చేర్పించాలని విద్య కమిటీ చైర్మన్ అశ్వత్థ పిలుపునిచ్చారు. బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం పరిగి మండల కేంద్రంలో జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూన,ప్రారంభం అయిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పాఠశాల బాల బాలికలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలను బూట్లు సాక్షులు బెల్టు బ్యాగ్ తో కూడిన కిట్టు ప్రధానోపాధ్యాయులు కృప సత్యరాజు జనసేన మండల ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం జనసేన మండల ప్రధాన కార్యదర్శి అశ్వత్థ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న బోధన తీరు బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సిబ్బంది ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని కళ్ళుమరి గ్రామంలో గురువారం సిడిపిఓ నాగమల్లేశ్వరి, సర్పంచ్ గంగ మ్మ నాగరాజు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం వద్ద పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల చేత వారు అక్షరాలను దిద్దిస్తూ, విద్య ప్రాముఖ్యతపై పిల్లలకు వారు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమల్లేశ్వరి, సర్పంచ్ గంగమ్మ నాగరాజు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలను అంగన్వాడి స్కూల్లో చేర్పించండి
### – సిడిపిఓ గాయత్రి పిలుపు



నల్లమాడ, మేజర్ న్యూస్ :అంగన్వాడి స్కూ ల్ నందు మూడు సంవ త్సరాలు నిండిన చిన్న పిల్లల ను అంగన్వాడి బడిలో ఐదు సంవత్స రాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ గాయత్రి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన నల్లమాడ నాలుగో సెంటర్ నందు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ భారతి బాయి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లలో చిన్న పిల్లలకు పౌష్టికాహారం తో పాటు అన్ని సదుపాయాలను కల్పిస్తుందని అంగన్వాడీ సెంటర్లలో చిన్నపిల్లలకు ఆటవిడుపు వస్తువులతో పాటు వారికి ఆట పాట నేర్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కొత్తగా అంగన్వాడి బడిలో చేరిన చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్య వతి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ లక్ష్మి, సెక్టర్ యూనియన్ లీడర్స్ రంగమ్మ,పద్మావతి, మేరీ సుజాత, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, నాగేశ్వరి, కార్యకర్తలు ఆయాలు ఉన్నారు.

# పుట్టపర్తిలో మెప్మా జిల్లా కార్యాలయం ప్రారంభం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ సమీపంలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద జిల్లా కార్యాలయం ప్రారంభమైంది. శ్రీ సత్యసాయి జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో గురువారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు అనంతపురం కేంద్రంగా మెప్మా కార్యకలాపాలు జరుగుతుండగా గురువారం జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో కల మెప్మా అధికారుల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో మెప్మా కార్యాలయానికి ప్రారంభించినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ పద్మావతి తెలిపారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే పల్లె సింధూరతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు లు మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి,అనంతపురం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ విశ్వ జ్యోతి, పుట్టపర్తి మున్సిపల్ మేనేజర్ లక్ష్మీదేవమ్మ, మెప్మా సీఎం రమాదేవి, కోఆర్డినేటర్లు దూద్ పిర్, ధరణితోపాటు డీఈఓ మూర్తి, ప్రశాంతి పట్టణ సమైక్య జిల్లా అధ్యక్షురాలు పద్మావతి, కార్యదర్శి రామ తులసమ్మ పలువురు ఆర్పిలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

# ప్రభుత్వ వైఫల్యం వల్లే.. దళిత, గిరిజన విద్యార్థినులపై అఘాయిత్యాలు

### – బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోకపోతే ఉద్యమిస్తాం – అనంతలో వైసీపీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం వల్లే దళిత, గిరిజన బాలికలు, యువతులపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డిలు విమర్శించారు. గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకు నిరసనగా... రామగిరి మండలం లో సామూహిక అత్యాచారానికి గురైన దళిత బాలికకు న్యాయం చేయాలని గురువారం జిల్లా కేంద్రంలో వైసీపీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి... సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి బైఠాయించారు. అనంతరం విద్యార్థిని తన్మయి తండ్రి లక్ష్మీపతి తో కలిసి వైసీపీ నాయకులు ఆర్డీవో మలోలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కుంబా రవిబాబు మాట్లాడుతూ తన్మయి హత్య పూర్తిగా ప్రభుత్వ హత్యానేనన్నారు. బాధిత బాలిక తల్లిదండ్రులు ముందే పోలీస్ స్టేషన్ వెళ్లి పలువురు వ్యక్తుల పై ఫిర్యాదు చేసిన.... పోలీసుల నిర్లక్ష్యం వల్లే తన్మయి దారుణ హత్యకు గురైందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు వేధింపులు పెరిగిపోయాయి అన్నారు. తన్మయి హత్య నిందితులను వెంటనే అరెస్టు చేసి, బాలిక మృతదేహానికి రీ పోస్టుమార్టం చేసి బయట కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంత వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు జరుగుతుంటే.. నావద్ద లాటి లేదు, తుపాకి లేదంటూ హెూంమంత్రి అనిత మాట్లాడిన తీరు సరే అయితే కాదన్నారు. కేవలం ప్రతిపక్షాలను తిట్టడానికి ఆమెకు పదవి ఇచ్చినట్లుందన్నారు. తన్మయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, ఐ సెంటు స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమీ ప్రభుత్వంలో శాంతి భద్రతలు క్షీణించాయని... పోలీసులు టిడిపి నాయకులు చెప్పిన మాటల్ని వేదవాక్కుగా తీసుకొని పనిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే తన్మయి, రామగిరి లోని దళిత బాలిక కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సాకే చంద్ర, వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ బాబు నాయక్, మాజీ ట్రైకర్ చైర్మన్ గూండా సురేంద్ర, వైసీపీ ఎస్టీ సెల్ నాయకులు సాగే శ్రీనివాసులు, గోవింద నాయక్, గుజ్జుల శివయ్య, గుజ్జుల లక్ష్మణ్ కుమార్, మోహన్ నాయక్, సాకే రాజశేఖర్, రాజు నాయక్, గౌతం నాయక్, అశ్వర్థ నాయక్, సాకే మురళి, సాకే శివశంకర్ తో పాటు పెద్ద ఎత్తున గిరిజన సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు :ఎస్పి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా ధర్నాలు రాస్తారో కోలు చేస్తే కఠిన చర్యలు తీసు కుంటాం.. సున్నితమైన విషయాలలో బాధిత కుటుంబాలను మరింత బాధపెట్టే విధంగా వ్యవహరిస్తూ , ధర్నాలు రాస్తారోకోలు చేపడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి.రత్న హెచ్చరించారు. రామగిరి మండలంలో బాధితుల పరామర్శ పేరుతో పోలీసుల అనుమతులు లేకుండా ధర్నాలు రాస్తారోకోలు చేపట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులకు న్యాయం చేసేందుకు చట్టం ఉందని, మైనర్ బాలిక సంఘటన విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆందోళనలు చేయడం ద్వారా బాధితుల వివరాలు బహిర్గతమై వారు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. బాధితుల హక్కులకు ఎటువంటి భంగం కలిగించకుండా వ్యవహరించాలన్నారు. ఈ విషయాన్ని సెన్సిటివ్ విషయంగా పరిగణించి ఆందోళనలు, నిరసనలు చేయకూడదని ఎస్పీ సూచించారు. అలా ఎవరైనా వ్యవహరిస్తే అటువంటి వారిపై పోలీస్ శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు.

# మండల వ్యాప్తంగా వేరుశనగ విత్తన పంపిణీ



అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 10: మండల వ్యాప్తంగా మండల కన్వీనర్ గణేష్ మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ అమరాపురం1, మద్దనకుంట, గౌడనకుంట, అగ్రహారం, కె శివరం హేమవతి రైతు సేవ కేంద్రంలో సబ్సిడీ వేరుశనగ విత్తనం పంపిణీ ప్రారంభించడం జరిగింది. మండలానికి 2,100 క్వింటాళ్లు కేటాయించడం జరిగిందని, ఇందులో 1503 మంది రైతులకు గాను 1353 క్వింటాళ్ల వేరుసెనగను రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో మంగళవారం నుండి వేరుశనగ పంపిణీ చేయడం జరిగింది. కావాల్సిన రైతులు అందరూ కూడా రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకొని వేరుశనగ విత్తనమును పొందగలరని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అందరూ కూడా రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ రైతుసేవ కేంద్రం అధికారులు మోహన్, సౌమ్య, మహాలక్ష్మి పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరుపాక్షి, డీలర్ సంఘం అధ్యక్షుడు బంగారు పాల్యం తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ షకనప్ప, రఘు యాదవ్, డీలర్ హనుమంతరాయ, సర్పంచ్ గోవిందప్ప, ఎంజారప్ప, కెంచప్ప శివరం రైతు సేవ కేంద్రంలో విత్తన వేరుశనగ పంపిణీలో ప్రభాకర్, జనసేన నాయకుడు శివకుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# కూటమి పాలనకు ఏడాదైన సందర్భంగా కూటమి శ్రేణుల సంబరాలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఏపీ రాష్ట్ర కూటమి పాలనకు ఏడాదైనా సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే బాలకృష్ణ సూచనల మేరకు హిందూపురం పట్టణంలో కూటమి నాయకులు గురువారం సుపరి పరిపాలన - స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ ప్రజల ఇచ్చిన అవకాశం పూర్తిగా సద్వినియోగం చేసుకొని ప్రజాభిమానం పొందుతున్న ప్రభుత్వానికి ఒక్క ఏడాది పూర్తి చేసుకోవడం సందర్భంగా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

**-పార్నపల్లి వద్ద పైపులైన్ పరిశీలించిన హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం మున్సిపాలిటీలో ప్రజలకు నిరంతరంగా శుద్ధమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. గురువారం పార్నపల్లి వద్ద పైపులైను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. పార్నపల్లి డ్యాం నుండి వచ్చే ప్రధాన నీటి పైప్‌లైన్‌లో ఏర్పడిన లోపాన్ని అధికారులు గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ విరేష్, ఇతర సంబంధిత అధికారులతో కలసి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, పరిస్థితిని సమీక్షించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ స్పష్టమైన ఆదేశాల మేరకు, ప్రజలకు నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంలో అధికారులు తక్షణమే లీకేజీ ప్రాంతాన్ని గుర్తించి, మోటార్ల పునఃస్థాపన, పైప్‌లైన్ మరమ్మతులు, తాత్కాలికంగా వేరుశాఖలతో సమన్వయపరి చి తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే, పరిసర కాలనీలకు వేళకు నీటి సరఫరా ఉండేందుకు ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం ట్యాంకర్లు పంపించడానికి కూడా ఎప్పటికప్పుడు ప్రత్యేక చొరవ చూపుతూ ఆయన తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగితే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ విరేష్, మున్సిపల్ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు ఏడాది: కూటమి నాయకుల కేక్ కటింగ్



**తాడిమర్రి , మేజర్ న్యూస్ :** సుపరిపాలన అందించి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, కూటమి నాయకులు తాడిమర్రి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమిలోని వివిధ పార్టీలకు నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి తెదేపా మండల నాయకులు ముంటి మడుగు వినోద్ మాట్లాడుతూ మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో ప్రజలకు సుపరిపాలన అందించడానికి తమ ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి, పారదర్శక పాలన వంటి అంశాలను వారు ప్రస్తావించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుక ప్రభుత్వానికి ప్రజల మద్దతును మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విపక్షాల విమర్శలను తిప్పికొడుతూ, తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పాలన తమకు ఒక గొప్ప అనుభూతిని ఇచ్చిందని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని నాయకులు అల్లే పక్కిరారెడ్డి , రాము , బిల్లే చంద్ర , మోహన్ గౌడ్ తెలిపారు.

## యోగను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**-జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మారం పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ మైదానము నందు నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా విజయవంతానికి కృషి చేసిన పట్టణ ప్రజలకు ప్రతి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యోగ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల స్వామి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయ వంతమైన సందర్భంగా గురువారం విలేకరి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాజుల సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 21వ తేదీ జరిగే యోగ డే భాగంగా మే 21 నుంచి జూన్ 21 వరకు , యోగ అవగాహన సదస్సులో భాగంగా జూన్ 11వ తేదీ కామన్ యోగ ప్రోటోకాల్ ప్రకారం జరిగిన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ , జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, సత్య సాయి జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ,ఎస్పీ, ఆర్ డి ఓ , పట్టణ మున్సిపల్ కమిషనర్ , ఎంపీడీవో , జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్లోని సిబ్బంది, యోగ సాధకులు, పట్టణంలోని వివిధ సేవా సంఘాలు , పట్టణ పుర ప్రముఖులు అవగాహన సదస్సుకు హాజరై విజయవంతానికి కృషి చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యోగాలో పాల్గొని ఆరోగ్య సూత్రాలను తమ ఆరోగ్యానికి బాటలు వేసిన ప్రతి ఒక్కరికి అను కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో బోల్తా.. ఏడు మంది మహిళలకు తీవ్ర గాయాలు

**క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, కూటమి నాయకులు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గార్మెంట్స్ లో విధులు ముగించుకొని తిరుగు ప్రయాణమైన మహిళల ప్యాసింజర్ ఆటో బోల్తాపడటంతో ఏడు మంది మహిళలు తీవ్రంగా గాయపడిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు దాదాపు 11మంది మహిళలు ప్యాసింజర్ ఆటో లో వెళుతున్నారు. అయితే గోరంట్ల కదిరి ప్రధాన రహదారి నుండి ఎముకల గుట్లపల్లి వైపుకు వెళ్లే రహదారి వద్ద అదుపుతప్పి ఆటో బోల్తా పడిన సంఘటనలో ఏడు మంది మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ప్రైవేటు వాహనాలలో గోరంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప కూటమి నాయకుల పరామర్శ :** ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గోరంట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మాజీ ఎంపీ, మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. అలాగే మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అదే విధంగా మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నాగరాజు, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, షేక్ అజ్మతుల్లా, జిలాన్, మహేంద్రతో పాటు కూటమి నాయకులు పరామర్శించి, సహాయక చర్యలు చేపట్టారు. అయితే డ్రైవర్ గంగాధర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సంఘటనపై సిఐ బోయ శేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజలకు మంచి చేయడానికి ప్రయత్నించండి..

**చెడు ప్రచారాన్ని చేస్తే సహించం.. టిడిపి సీనియర్ నాయకులు**



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల కుటుంబం పై అసత్య ప్రచారాన్ని చేస్తే సహించబోమని రామగిరి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పేరూరు గ్రామంలో ఏడుగురాళ్లపల్లి ఘటనపై వస్తున్న ఖండిస్తూ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఏడు గుర్రాల పల్లిలో జరిగిన సంఘటనకు సంబంధించి నిందితులను పోలీస్ శాఖ అరెస్టు చేయడం జరిగిందని వారికి తగిన శిక్ష పడడం ఖాయమని ఈ సంఘటనకు సంబంధించి పరిటాల కుటుంబాన్ని విమర్శించడం సరికాదని పరిటాల కుటుంబం అంటేనే మంచికి మారుపేరని అవాంఛనీయ సంఘటనలను పరిటాల కుటుంబం ఎప్పుడు ప్రోత్సహించదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాప్తాడు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. వైసిపి నాయకులు వీలైతే ప్రజలకు మంచి చేయడానికి ప్రయత్నించండి అని ఈ సందర్భంగా వారు హితవు పలికారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక అసత్య ప్రచారాలను చేయడం సబబు కాదని అసత్య ఆరోపణలను ప్రచారం చేస్తే సహించవమని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు , మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మండల కన్వీనర్ సుధాకర్ ,టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు చిత్తరంజన్, దుబ్బార్లపల్లి సుబ్బరాయుడు, గుర్రం శ్రీనివాసులు, పూజారి హక్కులప్ప, రాప్తాడు ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, పేపర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు నాణ్యమైన విత్తన కాయల పంపిణీ

**టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి తెలిపారు. గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 1603 క్వింటాల్ విత్తనం రాగ 1168 రైతులకు గాను 996 క్వింటాల్ విత్తనం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. సాగుచేసే రైతులందరికి వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మునికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ మండల కన్వీనర్ సోమ శేఖర్, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, ఉత్తమ రెడ్డి, గిరిధర్ గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, సుబ్బారెడ్డి, నాగరాజు, వేణు, భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ చందమూరి గోపాల్ రెడ్డి, లక్ష్మీ నరసు, బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్ కుమార్, సురేష్, మహేంద్ర, అమానుల్లా, రఫీక్, ఉస్మాన్ ఖాన్ చంద్ర, మనోహర్, మూర్తి, శ్రీనివాసులు మరియు కూటమి నాయకులు చేతుల మీదుగా రైతులకు వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం మండల స్థాయిలో ప్రారంభించారు.

## కూటమి ఆధ్వర్యంలో సంబరాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. . కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీఎస్సీ తో పాటు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం మరియు ఆగస్టు 15కు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు తప్పనిసరిగా నూరు శాతం అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కూటమి నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్ కుమార్, సురేష్, నిమ్మల శ్రీధర్, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, ఉత్తమ రెడ్డి, వేణు, నాగరాజు, చంద్ర, మనోహర్, మూర్తి, మహేంద్ర, శ్రీనివాసులు, లక్ష్మీ నరసు, కన్నా రెడ్డితో పాటు టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి



అనంతపురం మేజర్ న్యూస్ : పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు ప్రత్యేక యోగా, ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి తెలిపారు. అనంతపురం జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు తెలియజేయడమేమనగా అనంతపురం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు యోగాంధ్ర పరికరాల గుర్తింపు కొరకు 14-6-2025 వ తేదీ శనివారం రోజున జరుగును. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ మండల సమాఖ్య సంఘాల తరపున పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాను. దూరప్రాంతాల నుంచి వచ్చే వారు 7 గంటల లోపల ఏర్పాటు చేసిన వేదిక స్థలం వద్దకు చేరుకోగలరు. ఈ యోగా కార్యక్రమం తర్వాత దివ్యాంగులకు పరికరాల గుర్తింపు శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరికరాల గుర్తింపు కోసం కావలసిన జిరాక్స్ పత్రాలు... సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, యు డిఐడి కార్డు ఈ జిరాక్స్‌లన్నీ తీసుకురావాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 08554 232380 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.

## శ్రీ భూమానంద ఆశ్రమంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

### - ఆశ్రమ వ్యవస్థాపకులు, ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి..



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమా నంద ఆశ్రమంలో ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు, ప్రముఖ వాస్తు పండిట్ చెందకచర్ల ధనుంజయ స్వామి తెలిపారు. పౌర్ణమి సందర్భంగా ఆశ్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాదాలను భక్తాదులకు అందజేశారు. అనంతరం గురుపూజోత్సవం, భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుంజయ స్వామి మాట్లాడుతూ, భూమానంద ఆశ్రమంలో నిత్య అన్నదానం అదేవిధంగా పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా భక్తాదులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ పౌర్ణమి వేడుకలలో భాగంగా భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు వస్త్రదానం లో భాగంగా స్త్రీలకు చీరలు, పురుషులకు పంచెలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ శిష్య బృందం, భజన భక్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గర్భిణులకు అన్నదానం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ గురువారం దాదాపు 60 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథావిధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమానందన్ తల్లి పేరు మీద మాతృమూర్తులకు, గర్భిణీలకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమా నందన్ మిత్ర మండలి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

### - ఎస్ఎఫ్ఐ డిమాండ్




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో విద్యార్థులకు అనుగుణంగా ఆఫీసు బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో అధికారికి వినతిపత్రం ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ హిందూపురం ప్రాంత గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పట్టణానికి చదువు కోవడానికి విద్యార్థులు ప్రతీ రోజూ వచ్చి పోతూ ఉంటార అని పేద విద్యార్థులకు అనుగుణంగా బస్సులను నడపాలని కోరారు. అదే విధంగా బస్ పాస్ కౌంటర్ లో అధిక మొత్తం లో వసూలు చేస్తున్నారు అని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో బస్ డిపో ఎదుట ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కన్వీనర్ అఫ్రిది, కో కన్వీనర్ అజ్మల్, ఇస్మాయిల్, ఉమేష్, రాజిక్ పాల్గొన్నారు.

# ఆరోగ్యం కోసం యోగాను అలవర్చుకోవాలి

### - అనంతపురం 14 వ బెటాలియన్ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం : డియంహెచ్ఓ డా.ఈబి దేవి





అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం 14 వ బెటాలియన్ ప్రాంగణం జంతులూరు లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 వ బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్ , డి యం హెచ్ ఓ .డా .ఈబి దేవి , అడిషనల్ కమెండెంట్ కేశవరెడ్డి ,డి యస్ పి లు ,ప్రసాదరెడ్డి , వెంకటశివారెడ్డి ,మహబూబ్ బాషా ,ఇన్స్పెక్టర్ నాగేంద్ర బెటాలియన్ వైద్య అధికారి డా ఆదిశేషు ,ఆయూష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ , యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , పతంజలి రవికుమార్ ,గోవిందరెడ్డి,శర్మ మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతు అందరూ యోగాంధ్ర కార్యక్రమము లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని , సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితం లో యోగ ఒక భాగం చేయాలని ,ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అములు చేయుచున్నావని , ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు అందరూ యోగాను సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,జిల్లా లో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి .ఐ ఏ ఎస్ , 14 వ బెటాలియన్ కమాండెంటు ప్రభుకుమార్ ,కు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి పాలన

### - ఏడాది పూర్తిపై టిడిపి నాయకులు సంబరాలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రజల ఆకాంక్షలు, ఆసియా గల సాధన కోసం రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఏడాది కూటమి పాలనలో పలు విప్లవాత్మక పథకాలు అమలు చేయడం జరిగిందని, భవిష్యత్తులో ప్రజలకు మరి న్ని సేవలు అందివ్వడానికి ప్రణాళికలు రూపొందించినట్లు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొ న్నారు. కూటమి పోవాలని ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా రాష్ట్రము అన్ని రంగాల్లో వెనుకబడిందని, అన్ని వర్గాల వారు చితికి పోయారని, వైకాపాలనపై విసుగు చెంది రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజలు కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీ అందజేశారని ఆయన అన్నారు. ప్రజల ఆశలు, ఆశయ సాధన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గత వైకాపాలను కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర విద్యారంగా అభివృద్ధి, చదువు ద్వారా అన్ని వర్గాల వారు సమాజంలో ఉన్నత స్థాయి చేరు కొంటారని ఆశయంతో తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు చొప్పిన ఆర్థిక సాయం ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే అన్నా క్యాంటీన్లు, దీపం, 2, పథకం, సామాజిక పింఛన్ల సొమ్ము పెంపు, రైతు భరోసా వం టి సంక్షేమ పథకాలతో పాటు యువతకు ఉపాధి ఉద్యోగ కల్పన నిమిత్తం భారీ ఎత్తున పరిశ్రమల ఏర్పాటు, ఐటీ హబ్బుల నిర్మా ణం, వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళా ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు, అమరావతి, పోలవరం, హంద్రీనీవా వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో మరింత సంక్షేమ అభివృద్ధి పాలన అందించడానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యక్రమాలు చేపట్టనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమేష్ బాబు, అశ్వర్థ రెడ్డి, నరసింహ యాదవ్, తుమ్మల సూరి, సంకేపల్లి మాజీ సర్పంచ్ రమేష్, సూర్య సేకర రాజు, రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, నందా, సురేంద్ర, ఆనంద్, పలు గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వంకు ఏడాది పూర్తి

### - నల్లమాడలో కూటమి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు



నల్లమాడ, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లమాడ లో ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నే పుట్టపర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయం అంటే అధికారం చలాయించడం కాదని, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం వినియోగిస్తున్నట్లు నిరూపించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. తల్లికి వందనం 15000 రూపాయలు, అన్నా క్యాంటీన్లు, దీపం పథకం-2, ఎన్టీఆర్ భరోసా, నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ, సిసి రోడ్లు జాతీయ రహదారులు, పరిశ్రమలు విరివిగా ఏర్పాటు చేసి ప్రజల మన్నలను పొందుతున్నామన్నారు. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మైలే రామచంద్ర, కొట్ల మంజూ రెడ్డి, డీలర్ ఎరికే నరసింహులు, బి. రమణారెడ్డి, కేశవరెడ్డి, నాగే నాయక్, ఎన్. నరసింహులు, ఈశ్వరయ్య, ప్రభాకర్, మణి కుమారి, టోపీ సాబ్, అక్కులప్ప నాయక్, గ్యాస్ అంజి, అమ , వి.సుమిత్ర, మహేశ్వరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాఠశాలకు సన్న బియ్యం పంపిణీ

### - పంపిణీ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు సంజీవ

గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రంలో బేలోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ తనయుడు టిడిపి యువ నాయకుడు సంజీవ ప్రధానోపాధ్యాయులు స్కూల్ చైర్మన్ ఆధ్వర్యంలో పంపిణీ నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్నం భోజనం పథకానికి సన్నబియ్యం పంపిణీ చేయాల ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా సంజీవ మాట్లాడుతూ అందులో భాగంగా పాఠశాలలకు ముందుగానే సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. అన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి పేద పిల్లలకు సన్న బియ్యంతో భోజనం వడ్డిం చనున్నారు. ఈ నెల 12న బడుల్లో సన్న బియ్యం అందచేత కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు. బియ్యాన్ని 25 కేజీల సంచిలో ప్యాకింగ్ చేసి పంపిణీ చేస్తారు. పేద పిల్లలకు సన్న బియ్యంతో భోజనం బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ వ్యవస్థ ఏర్పాటు చేసింది. బస్తాపై రాజకీయ నేతల చిత్రాలు లేకుండా ఇద్దరు చిన్నారుల ఫొటో, పాఠశాల, దానిపై జాతీయ జెండా ఎగురు తున్నట్లు చిత్రం, ప్రభుత్వ లోగోను ముద్రించారు. బియ్యంలో మైక్రోన్యూట్రియంటుల సమృద్ధిగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. బియ్యం నాణ్యతపై ప్రధానోపాధ్యాయుల నుంచి స్టార్ రేటింగ్ రూపంలో అభిప్రాయం స్వీకరిస్తారు. మండలస్థాయి నేరుగా బడులకు చేరవేస్తారు. ప్రతి బస్తాపైన క్యూ ఆర్ కోడ్ ఉంటుంది. స్టాక్ తీసుకున్నప్పుడు ప్రధానోపాధ్యాయులు కోడ్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఏ బస్తాను ఎక్కడ వినియోగిం చాలన్న వివరాలు మధ్యాహ్న భోజన పథకం డైరెక్టరేట్లో ఉంటాయి. తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తాండా గ్రామంలో పీఎం ధర్తి ఆబ జన్జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాగులగుడ్డం తాండా పంచాయితీలో ప్రధాన మంత్రి ధర్తి ఆబ జన్జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ని కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎస్టీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీరాంజనేయులు, శింగనమల సీఐ కౌలుట్లయ్య,సీడీపీఓ చల్లా లలిత,పీఆర్ డీఈ కృష్ణజ్యోతి,తహశీల్దార్ బ్రహ్మయ్య,ఎస్ఐ విజయ్ కుమార్,హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు,ఏపీఓ దామోదర్ ,ఆర్ డబ్ల్యూయస్ ఏఈ రవీంద్ర రెడ్డి,ఏపియం ఈశ్వరయ్య, పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గిరిజన గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేయడమే ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు.ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ గ్రామీణ మౌలిక సదుపాయాలు మరియు గిరిజన సంక్షేమాన్ని పెంపొందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా మూడు గ్రామాలు ఎంపిక చేశారని గుంతకల్లు తాండా, వజ్రకరూరు తాండా, నాగులగుడ్డం తాండా ఎంపిక చేశారని తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం నిధులు 50 లక్షలు సీసీ రోడ్లకు మంజూరు చేయడం జరిందని తెలిపారు. జలజీవని మిషన్ లో భాగంగా త్రాగునీటికి ప్రత్యేక నిధులు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 30వ తేదీ వరకు తాండా గ్రామంలో కొనసాగుతుందని ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు.

## కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ నాగ మునెమ్మ చేతుల మీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసినట్లు ఎంఈఓలు నరసింహా రాజు,శివ ప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ గీతారాణి తెలియజేశారు. ఈకార్యక్రమం ముఖ్య అతిధులుగా ఎంపీపీ యోగేశ్వరి, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ,కేజీబీవీ పాఠశాల కమిటీ చైర్మన్ పెద్దక్క పాలొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని,విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే షుగర్ వ్యాధి

### - మూడు సూత్రాలను పాటించండి- జాతీయ మధుమేహ వారోత్సవం

### - డాక్టర్ ఎం.వైభవ్, కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్, కిమ్స్ సవీర, అనంతపురం



అనంతపురం, మేజర్ న్యూస్ : వయసుతో సంబంధం లేకుండా షుగర్ వ్యాధి చాప కింద నీరులా వ్యాప్తి చెందుతోంది. మారుతున్న జీవనశైలి తీవ్ర ప్రభావం చూపుతోంది. అనంతపురం జిల్లా వ్యాప్తంగా గతంతో పోలీస్తే ఇప్పుడు షుగర్ వ్యాధి ఉన్నవారి సంఖ్య పెరగడం చూస్తున్నం.

గతంలో షుగర్ వ్యాధి వయసు పైబడిన వారిలో చూసే వాళ్లం. కానీ ఇప్పుడు అతి చిన్న వయసులో కూడా పిల్లలు సైతం షుగర్ వ్యాధికి గురవుతున్నారు. షుగర్ వ్యాధి ఉన్నదన్న విషయం తెలియకుండా జీవిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిని పరీక్షించుకోవడం ఎంతో అవసరం. షుగర్ (మధుమేహం) అనేది శరీరంలో కార్బొహైడ్రేట్లును సరైన విధంగా ప్రాసెస్ చేయలేకపోవడం వల్ల ఇన్సులిన్ లోపం లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ వల్ల ఏర్పడుతుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి (హైపర్ గ్లైసీమియా) పెరిగి అనేక రకాల సమస్యలు ఏర్పడతాయి.

మధుమేహం అనేక రకాలుగా ఉంటుంది

టైప్1 మధుమేహం: చిన్న వయస్సులో కనిపించే ఈ రకం శరీరంలో పూర్తి ఇన్సులిన్ కొరత వల్ల వస్తుంది.

టైప్ 2 మధుమేహం: ఇది అత్యంత సాధారణం, ఇది ఇన్సులిన్ రెసిస్టెన్స్ , ఇన్సులిన్ లోపం వల్ల కలుగుతుంది.

గర్భసంబంధ మధుమేహం: గర్భధారణ సమయంలో ప్లాసెంటల్ హార్మోన్ల వల్ల ఇన్సులిన్ ప్రభావం తగ్గినప్పుడు కలిగే రకం.

ఇతర రకాల మధుమేహం: జన్యుపరమైన కారణాలు, ప్యాంక్రియాస్ సంబంధిత సమస్యలు, అధిక కాంటర్-రెగ్యూలేటరీ హార్మోన్లు. దేశంలో మధుమేహ ప్రబలత 11.4% కాగా, సుమారు 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. వీరిలో ఇంకా 5 కోట్ల మంది రోగులు గుర్తించబడలేదు. యువతలో కూడా ఈ వ్యాధి వేగంగా పెరుగుతోంది.

**టైప్ 2 మధుమేహానికి ప్రమాదకర కారకాలు:**

ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, కుటుంబ చరిత్ర, వయస్సు, శారీకర వ్యాయమం చేయలేకపోవడం, పిసిఓఎస్, గర్భసంబంధ మధుమేహం. మధుమేహ లక్షణాలు కొన్ని సందర్భాల్లో స్పష్టంగా కనిపించవు. కాబట్టి, హై రిస్క్ గ్రూపుల్లో రక్తంలో చక్కెర స్థాయి తరచుగా పరీక్షించడం చాలా అవసరం. ఇది గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, మూత్రపిండాల వైఫల్యం, కంటి చూపు మందగించడం, లైంగిక సమస్యలు, పాదాల్లో అల్సర్స్, గాయాలు, కాలు తొలగించాల్సిన పరిస్థితుల నుంచి కాపాడుతుంది. మధుమేహాన్ని ముందుగానే గుర్తించడం, నివారించడం ప్రజల్లో చక్కెర పరీక్షపై (షుగర్ టెస్ట్) అవగాహన పెంచాలి, జీవనశైలి మార్పులు చాలా అవసరం, వ్యాయామం, జాగింగ్, క్రీడలు, కార్డియో వర్కౌట్స్, ఆహార నియంత్రణ, ప్రొటీన్లు, ఫైబర్ ఎక్కువగా తీసుకుని, కార్బొహైడ్రేట్లు, కొవ్వులు తగ్గించాలి, శరీర బరువు 5-10% తగ్గించాలి, నిద్ర , ప్రతి రోజు 7, 9 గంటలు, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి, పొగతాగే అలవాటు మానేయాలి. మధుమేహం వచ్చాక, నిరంతరంగా వైద్యులను సంప్రదిస్తూ చికిత్స కొనసాగించాలి. ఇప్పుడు చాలా ఆధునిక మందులు, ఇన్సులిన్ లభిస్తు న్నాయి. స్థాయిని 7% లోపు ఉంచుకోవాలి. కానీ మన దేశం గ్లోబల్ సగటు 7% కి 9.1 HbA1cతో ఉంది. ఇది చాలా ప్రమాదకరం. దీన్ని తగ్గించాల్సిన అత్యవసరం ఉంది.

కొలవండి గమనించండి నియంత్రించండి అనే మూడు ముఖ్యమైన సూత్రాలను పాటించడం ద్వారా మధుమేహాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. మధుమేహంపై అవగాహన పెంచుకుని, రక్తంలో చక్కెర స్థాయిని క్రమం తప్పకుండా పరిశీలించండి. ఆరోగ్యంగా జీవించండి.

## చిత్రావతి నది కబ్జా చేసిన రెడ్డప్ప శెట్టిపై చర్యలు తీసుకోవాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్



చిలమత్తూరు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కొడికొండ సమీపంలో గల చిత్రావతి నది ని కబ్జా చేసి ఆ నదికి అడ్డంగా అక్రమ కట్టడా లు నిర్మింపజేసిన రెడ్డప్ప శెట్టి పై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆ నది నీరు దిగువ ఉన్న రైతులకు వెళ్లకుండా అక్రమ కట్టడాన్ని రెడ్డప్ప శెట్టి అనే రియాల్టర్ నిర్మాణం చేసిన బ్రిడ్జిని గురువారం సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ చిత్రావతి నదికి అడ్డంగా అక్రమ కట్టడాలు రెడ్డప్ప శెట్టి నిర్మించిన బ్రిడ్జి, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా పెద్ద పెద్ద నీటి కుంట లను ప్రభుత్వం తొలగించేందుకు సన్నాహాలు చేయాలని డిమాండ్ చేశారు. కోడూరు సర్వే నెంబర్ 679 లో ఈడి అటాచ్మెంట్ భూమిని ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టారని, అధికారులను, ప్రజాప్రతినిధులను అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ల రూపంలో పొందారని, బినామీల పేరుతో ప్రభుత్వాన్ని తప్పుదోవపట్టించి పాలీహౌస్ నిర్మాణం చేపట్టి సబ్సిడీలు పొందారు. ఇటీవల పదేపదే పత్రికల్లో కథనాలు రావడంతో రెడ్డెప్ప శెట్టి కి ఎవిక్షన్ నోటీసు జారీ చేశారు. కంచె, భూ ఆక్రమణలపై స్పందించిన అధికారులు

ఎస్టేట్ లో పెనుగొండ ఆర్డీఓ, తహసిల్దార్ రహస్య పర్యటన ఇటీవల చేసినా ఇంత వరకు ఏమి జరిగిందో దేవుడికే ఎరుక. అంతేకాక ఏపీఐఐసీకి చెందిన దాదాపు 50 ఎకరాల భూమిని ఆక్రమించుకొని హార్టికల్చర్ ద్వారా రూ ఆరు కోట్లు నుంచి రూ. 10 కోట్లు ప్రభుత్వం నుంచి లబ్ధి పొంది ప్రభుత్వాన్ని మోసం చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో రెడ్డప్ప శెట్టి ఆక్రమించిన భూము లపై, చిత్రావతి నది పరిరక్షణ కోసం దశల వారి ఉద్యమాన్ని రైతులను కలుపుకొని చేపడుతున్నట్లు సిపిఐ నాయకులు తెలి పారు. సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతుల దగ్గర ఎకరా, రెండెకరాలు భూములు పరిశ్రమల కోసం తీసుకోవడం కంటే ఇలాంటి భూస్వాముల దగ్గర వందల ఎకరాల భూములను పరిశ్రమల కోసం భూమిని సేకరిస్తే సిపిఐ పార్టీగా స్వాగతిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా రైతు సంఘం నాయకులు గోవింద్ రెడ్డి, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సిపిఐ కార్యవర్గ సభ్యులు డి.బాబు, మారుతి రెడ్డి, చలపతి, సమీవుల్లా, నరసింహమూర్తి, జబీవుల్లా,నాయకులు నౌషాద్, జిలాన్, చంద్ర, జియా తదితరులు పాల్గొన్నారు.

## 16న దివ్యాంగులు, వయోవృద్ధుల గుర్తింపు శిబిరం

### - మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్: దివ్యాంగులు, వయోవృద్ధులకు కావాల్సిన సహాయ పరికరాల కోసం ఈనెల 16వ తేదీన స్థానిక మోడల్ స్కూల్ లో దివ్యాంగులు, వయోవృద్ధుల గుర్తింపు శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ గురువారం తెలిపారు. ప్రభుత్వ సౌజన్యం, జిల్లా పరిపాలనా వారి సహకారంతో కాన్పూర్ కు చెందిన అలిమ్కో కృత్రిమ ఆవయవాల తయారీ సంస్థ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు మరియు వృద్ధులను పరీక్షించి, వారికి కావాల్సిన సహాయ పరికరాలను గుర్తించడం కోసం ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. . శిబిరానికి వచ్చేవారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, యూడీఐడీ కార్డు, 4 ఫోటోలు, మొబైల్ నెంబర్ తో పాటు అన్ని ధృవపత్రాలు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకుని రావాలని ఆయన సూచించారు.

# బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యార్థులు, యువతులపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని, నిందితులకు తక్షణమే శిక్షించడానికి... బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజకు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న, పోల వీరాలు గురువారం జిల్లా కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ హత్య కు గురైన గిరిజన విద్యార్థి కుటుంబం ను ఆదుకోవాలని,దళిత బాలిక కు మెరుగైన వైద్యం అందించాలని, ఈ రెండు కుటుంబల కు ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంటి స్థలం, 5.ఎకరాలు భూమి ఇచ్చి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎర్రిస్వామి, ఎస్సీ, ఎస్టీ అనంతపురం డివిజన్ సభ్యులు ప్రభాకర్, మీనుగా రామాంజనేయులు, ఫోరమ్ నాయకులు వంశీ కృష్ణ, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మా పిల్లల్ని బడి లేక పనులకు పంపుతున్నాం..

## ఎం.బి.పల్లి గ్రామంలో పాఠశాలను పునః ప్రారంభించాలి

## రాప్తాడు ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు తల్లిదండ్రుల లేఖ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మా గ్రామంలో బడి లేక పిల్లల్ని పనులకు పంపుతున్నాం. మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 3, 4, 5 తరగతులను పునః ప్రారంభించాలని ఎంబి పల్లి గ్రామస్తులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు లేఖ ద్వారా విన్నవించుకున్నారు. తమ గ్రామంలోని 3, 4, 5 తరగతులు గల పాఠశాలను ఆలమూరు పాఠశాలలో విలీనం చేశారు. తమ గ్రామానికి బస్సు, ఆటో రవాణా సౌకర్యం కూడా లేనందువల్ల పిల్లల్ని పాఠశాలలకు పంపించలేక పనులకు పంపే దుస్థితి దాపరించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకొని ఎంబి పల్లిలో పాఠశాలను పునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నిఘా

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఆయా సబ్ డివిజనల్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో సంబంధిత సమక్షంలో డ్రోన్ల ద్వారా శివారు ప్రాంతాలు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా డ్రోన్ల ద్వారా పరిశీలించారు. పట్టణాల సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్న పోలీసులు. పేకాట, చైన్ స్నాచింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం/గంజాయి సేవించే వారిపై నిఘా వేసి చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా... ఎన్ఫోర్స్మెంటు వర్క్ లో భాగంగా ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తించి ఫైన్లు విధిస్తున్నారు

# పాలకుల నిర్లక్ష్యం వల్లే మహిళలపై అత్యాచారాలు, హత్యలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పాలకుల నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఏపీ మహిళా సమాఖ్య అనంతపురం జిల్లా అధ్యక్షులు పార్వతీ ప్రసాదు, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి విమర్శించారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళల పై జరిగే అఘాయిత్యాలను అరికట్టడానికి కఠినమైన చట్టాలు లేవన్నారు. గంజాయి వాడకం, మద్యం అమ్మకాలు నిషేధించాలని.... కఠినమైన చట్టాలు ప్రభుత్వం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ప్రభుత్వాలు మహిళలను ఆకట్టుకోవడానికి ఉచిత గ్యాస్, బస్ ప్రయాణము తదితర వాటిని ప్రవేశ పెడుతున్నారు. వాటితో పాటు మహిళా రక్షణ కోసం ఇతర దేశాలలో అమలు చేసే చట్టాలపై పరిశోధన చేసి ఇక్కడ అమలుకు ప్రయత్నించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో యశోదమ్మ, అరుణ, నాగమ్మ, లీలావతి, ఫరీద్ పాల్గొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు సహాయ పరికరాల కోసం 14న ప్రత్యేక శిబిరం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వృద్ధులు, దివ్యాంగులకు సహాయ పరికరాల గుర్తింపు కోసం ఈనెల 14న పోలీస్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో ఉదయం 9 గంటలకు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని అనంతపురం ఎంపీడీవో పి. దివాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం అర్బన్, రూరల్ గ్రామపంచాయతీ పరిధిలోని వృద్ధులు, దివ్యాంగులు తమ యుడిఐడి కార్డు లేదా రసీదు, ఆధార్ కార్డు, సదరం ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్ ఫోటోలు, మొబైల్ తో పాటు అన్ని ధ్రువపత్రాలను రెండు జిరాక్స్ కాపీలను తీసుకెళ్లాలని ఎంపీడీవో తెలియజేశారు. ఈ అవకాశాన్ని వృద్ధులు, దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు.

# కూటమి నేతల వార్షికోత్సవం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు. కార్యకర్తలు కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. మండల కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పుడు నుండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, పేదలకు అండగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏడాది కాలంలోనే దాదాపు 60 శాతం పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని తెలిపారు. పేదల కు అండగా విద్యార్థుల తల్లిదండ్రులకు నేనున్నానని భరోసా నిస్తూ తల్లికి వందనం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని, ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపుతూ డీఎస్సీ నిర్వహణ, ఉచిత గ్యాస్, ఇచ్చిన హామీల కన్నా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తనదైన శైలిలో ప్రజలకు ఇచ్చిన హామీలను సైతం నెరవేరుస్తూ అభివృద్ధి బాటలో పరుగులు తీస్తున్నారని తెలిపారు



.ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం తో నిరంతరం ప్రజలకు చేరువు లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు అబ్దుల్ ఖాదర్, నాగభూషణ్ నాయుడు, మాజీ ఎంపీపీ మాబు సాబ్, సీనియర్ మైనారిటీ నాయకులు బషీర్ అహ్మద్, సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, సీనియర్ నాయకులు కుంద వెంకటరమణ, దేవేంద్ర గౌడ్, నాగిరెడ్డి, కరుణాకర్ నాయుడు, రామ్మోహన్, కిరణ్ నాయుడు, బాష (సి.బాబు), సతీష్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా ప్రసాద్, దేవలం వేణు, సుభహాన్, శ్రీరాములు, అదేప్ప లతోపాటు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షంలో కూడా ఘనంగా ఉచిత తులసి మొక్కల పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రతి ఇంట ఉచిత తులసి మొక్కల పంపిణీ కార్యక్రమం స్థానిక శ్రీనివాస్ నగర్ లో గల సీతారామాంజనేయ దేవస్థానంలో 511 తులసి మొక్కలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ క్రమంలో ఆలయ ధర్మకర్త ఆళ్ళగడ్డ రాము మాట్లాడుతూ.. గురువారం ఉదయం నుంచి వర్షం కురుస్తున్న భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి స్వగృహానికి తులసి మొక్కను తీసుకెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఇంటికి ఒక తులసి మొక్కను ఇవ్వాలన్న సంకల్పంతో దాత హనుమంతు, అలాగే శ్రీవారి సేవకులు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. కార్యక్రమంలో మొక్కల దాత హనుమంతు, శ్రీనివాస్, మహేంద్ర , ప్రసాద్, అనిల్, నాగరాజు, ప్రకాష్, సురేష్, ముఖేష్ పాల్గొన్నారు.

# జేవీవీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని సమైక్యాంధ్ర భవనంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు గుంతి మురళీ ధర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 122 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేవీవీ అనంతపురం నగర కమిటీ నాయకులు తిరుపాల్, మానవ హక్కుల నాయకులు భాష, జేవీవీ గౌరవాధ్యక్షులు అయూబ్ ఖాన్, రాయదుర్గం అధ్యక్షులు వీరన్న గుమ్మగట్ట, బ్రహ్మసముద్రం మండలాల అధ్యక్షులు మాంతేష్ , చనమల్లప్ప, డాక్టర్ శ్రీరామిరెడ్డి, జగదీష్, సిద్దేష్, మురళి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేక్ కట్ చేసిన బిజెపి నాయకులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు ఎన్డీఏ కూటమి 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు సున్నం పల్లి రంగారెడ్డి, మేకల వెంకటరమణ, ఆకుతోటపల్లి కిష్టప్ప, బూడిదలవారిపల్లి సురేష్, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. గురువారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమం వద్ద దాదాపు 22 మంది చిన్నారులకు బ్యాగులతో పాటు చాక్లెట్లు, జ్యూస్ ప్యాకెట్ అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు నాయుడు వారి సతీమణి స్వాతి వారి కుమార్తె చిరంజీవి చైత్ర పుట్టినరోజు సందర్భంగా ఎంపిక చేసుకున్న విద్యార్థులకు ఆరు రకాల విద్యా సామగ్రి అందించామన్నారు. పుట్టినరోజు నాడు విద్యార్థుల చదువుకు సహాయం చేయటం సంతోషంగా ఉందన్నారు. వీలున్న ప్రతి ఒక్కరు విద్యార్థుల చదువు కోసం సహాయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లలిత, భవిత తదితరులు పాల్గొన్నారు.

# శింగనమలలో సీఎం,డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శింగనమల నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో సుపరిపాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ప్రత్యేక పండుగ కార్యక్రమంను నిర్వహించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు తెలుగు తమ్ముళ్లు పాలాభిషేకం చేపట్టారు.శ్రీ ఆత్మరాముని దేవాలయం ప్రత్యేక పూజలు చేపట్టారు.

ఈసందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఏడాది పాలనలో మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం గురించి, సూపర్ సిక్స్ పథకాలు అమలుపరుస్తున్న విధానం గురించి తెలియజేశారు.బండారు శ్రావణిశ్రీ శింగనమల ఎమ్మెల్యేగా మరియు అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం ఏంపీగా సంవత్సరం పూర్తిచేసుకోవడం సంతోషకరమనీ తెలియజేశారు.ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మట్లగొంది సర్పంచ్ గాండ్ల రమేష్,ఆయకట్టు చైర్మన్ బోయ సత్య నారాయణ, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి,గోరంట్ల మారుతి నాయుడు, చితంబరి దొర,మాజీ జెడ్పిటిసి శాలిని, ,నాయకులు అనిల్ కుమార్ యాదవ్ , గుర్రం లక్ష్మీనారాయణ, అట్టే రామాంజనేయులు, సీ.వెంకటేష్ ,మాసూలు చంద్రమోహన్,బోయ సుధాకర్,బ్యాళ్ళ సుదర్శన్,మాజీ సర్పంచ్ అట్టే శ్రీనివాసులు,కొయ్యగూర పెద్దన్న,బోయ నాగరాజు,వీరాంజి,రాముడు,గాండ్ల రమేష్ ,రామకృష్ణ,డీలర్లు సత్యనారాయణ,శివ యాదవ్ ,మసూద్ వలి,తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

ఉరవకొండ . నేటి బాలలే రేపటి పౌరులని , అలాంటి మంచి పౌరులను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత అంగన్వాడి టీచర్ల దేనని హెచ్ఎం రామాంజనేయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రబియా తెలిపారు. మండలంలోని ఆమిద్యాల అంగన్వాడి కేంద్రం 4 లో అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రబియా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చేరే ప్రతి చిన్నారికి ( పిపి 1 ,పిపి2) 5 పుస్తకాలు అందజేస్తామన్నారు. వీటితోపాటు గుడ్డు, పాలు, నాణ్యమైన ఆహారం పంపిణీ చేస్తామన్నారు. చిన్నారులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా అంగన్వాడీల నిర్వహణ కొనసాగుతుందని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ,జి. రంగమ్మ, నాగవేణి,పి. రంగమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కలను పెంచి... పర్యావరణాన్ని కాపాడుకుందాం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:భారత ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్ పిలుపు మేరకు యస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ తన మాతృమూర్తి పేరిట కళాశాల ఆవరణంలో గురువారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తితో మొక్కలు నాటుతూ అమ్మను గౌరవించుకోవాలని డా.ఎన్.ఎ.వి. ప్రసాద్ సూచించారు. అమ్మ మనల్ని ఎలా పెంచి పెద్ద చేసిందో అదే తరహాలో నాటిన మొక్కను కూడా సంరక్షించి పెద్దగా చేసే వరకు కాపాడి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్ జాతీయ సేవా పథకం అధికారులు జి.ఆనంద్ బాబు,టి.సుదర్శన్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

## మనూరు అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని మనూరు అంగన్వాడి కేంద్రంలో గురువారం ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పిల్లలను ప్రైవేటు కాన్వెంట్లకు తల్లిదండ్రులు పంపించకుండా అంగన్వాడి కేంద్రానికి పంపించాలన్నారు . ఈ సందర్భంగా కాన్వెంట్ వద్దు – అంగన్వాడి ముద్దు అనే నినాదాలు వారు చేస్తూ, విద్య ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, పిల్లలు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల్లో తల్లికి వందనం లబ్ధిదారుల జాబితాలు – ఎంపీడీవో



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్, రూరల్ గ్రామపంచాయతీలలోని అన్ని గ్రామ సచివాలయాలలో తల్లికి వందనం పథకం అర్హుల జాబితాలను ప్రదర్శించడం జరుగుతుందని ఎంపీడీవో పి .దివాకర్ తెలియజేశారు. గురువారం ఆయన రుద్రంపేట పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించిన తల్లికి వందనం జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి జాబితాలలో పేర్లు లేకపోతే, బ్యాంకు ఖాతాలు ఇనాక్టివ్ లో ఉన్న.. విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే బ్యాంకులకు వెళ్లి తమ ఖాతా నెంబర్లకు ఎన్పీసీఎల్ లింకు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి యూ.హిదయతుల్లా, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీపీఐ (యం.యల్) లిబరేషన్ నూతన కార్యదర్శిగా వేమన

### – విద్యార్థి నాయకుడిగా ఉద్యమ ప్రస్థానం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం సీపీఐ (యం.యల్) లిబరేషన్ పార్టీ జిల్లా జనరల్ బాడీ మీటింగ్ అనంతపురం యన్.జి.ఓ హోమ్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ పొలిటి బ్యూరో సభ్యులు కామ్రేడ్ శంకర్, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బంగారవు హాజరై 15 మందితో నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమాల నుండి ఎదిగిన యువ నాయకుడు కామ్రేడ్ వేమనను అనంతపురం జిల్లా కొత్త కార్యదర్శిగా నియమించబడినట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బంగారవు పేర్కొన్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, చిన్న వయస్సులోనే ప్రజా సమస్యలపై పోరాట పటిమ కలిగిన నాయకుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యతిరేకంగా నిలిచే పోరాట శైలిని పార్టీ అభినందిస్తోందన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న వేమన, అనేక విద్యార్థి పోరాటాలను విజయవంతంగా నడిపించారు. తక్కువ వయసులోనే ప్రజా ఉద్యమాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల మధ్య వ్యాప్తి చేయడంలో



ఆయన ఉత్సాహం మరింత శక్తిని ఇస్తుందని పార్టీ భావిస్తోంది. ఈ నియామకంతో అనంతపురం జిల్లాలో సీపీఐ (యం.యల్) లిబరేషన్ మరింత బలపడుతుందని, యువతలో విస్తృతంగా ముద్ర వేసే దిశగా ముందడుగు వేస్తుందని మేము ఆశిస్తున్నాం. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా ఎన్నికైన వేమన మాట్లాడుతూ.. నాపై నమ్మకము ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యత ను మరింత ఉద్యమ స్ఫూర్తితో అనంతపురం జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తూ అనంతపురంలో రైతుల , కార్మికుల, మహిళల ,విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తాము అంటూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు టి.యస్.వలి, పరశురాముడు, సుజాతమ్మ, వెంకటేష్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం పెరవలి, నాగులగడ్డం తాండా గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు ఏఓ అన్వేష్ కుమార్ తెలియజేశారు.వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్థి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని రేకులకుంట శాస్త్రవేత్త డాక్టర్ నారాయణ స్వామి శింగనమల మండల రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ఏడు వందల జిల్లాల్లో రెండు వేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాలలో పర్యటించి నూతన సాంకేతికత మరియు కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాల పై సమాచారం, నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాలను అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్ నారాయణ స్వామి తెలిపారు.పంటల సాగులో అనువైన విత్తనాలు, రకాలు వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం తక్కువ మందుల పిచికారీ తదితర అంశాలు అధిక దిగుబడుల పై ఆధార పడి ఉంటాయని అన్నారు. ప్రతి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను వారు



వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి చర్చించారు.వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు.విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు, ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నారాయణ స్వామి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పెరవలి సర్పంచ్ రాజు, మారుతీ నాయుడు,మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, మౌనప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారిణి విశ్వేశ్వరి, రైతు సేవ కేంద్రం సిబ్బంది,విజయ భార్గవి, అనూష, పవన్ కుమార్,విజయ్, ఫయాజ్, ఉమాదేవి, సంధ్యా రాణి,అమరేష్, చంద్ర కళ,అఖిల,వీరనారమ్మ, నవీన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కళ్ళుమరి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గురువారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు సర్పంచ్ గంగమ్మ నాగరాజు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అదేవిధంగా మూడు జతల బట్టలను పంపిణీ చేశారు. గురువారం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి పెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగమ్మ నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం సన్న బియ్యం తో అన్నం వండడం ద్వారా విద్యార్థులకు మెరుగైన ఆహారాన్ని అందించగలుగుతున్నామని ఆయన తెలిపారు. మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఆయకట్టు సర్పంచ్ పెద్ద మూర్తి, స్కూల్ కమిటీ అధ్యక్షులు నరసింహమూర్తి, మారుతి రెడ్డి, కొండప్ప, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు ఆయకట్టు కింద పంట సాగుబడి కార్యక్రమం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు కింద ఘనంగా పంట సాగుబడి కార్యక్రమం నిర్వహించినట్లు చెరువు ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరంగయ్య స్వామి,లక్ష్మణరావు స్వామి,మత్స్యకార సంఘం ప్రెసిడెంట్ వెంకటనారాయణ,ఆయకట్టు డైరెక్టర్లు,రైతులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా పంట సాగుబడి కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలియజేశారు.పంట సాగుబడి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు.





## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి - ఎంపీడీవో

అనంతపురం రూరల్ మీద న్యూస్: పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు తమ పంచాయతీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అనంతపురం రూరల్ ఎంపీడీవో పి దివాకర్ తెలియజేశారు. గురువారం ఆయన రుద్రంపేట పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడుతో కలిసి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తోందని.... అందులో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపడుతోందని, ఈ కార్యక్రమం విజయవంతంలో పారిశుద్ధ్య కార్మికులు కీలకమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు బాగా పనిచేసి పంచాయతీని స్వచ్ఛతలో ముందంజలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రంపేట పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లా, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి వారి కోనయ్య మృతి కేసులో ఐదుగురు నిందితులు అరెస్ట్ .. రూరల్ సీఐ శేఖర్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామపంచాయతీ రాచానపల్లి గ్రామానికి చెందిన జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నాగరాజు తండ్రి రెడ్డివారి కోనయ్యను భూ సంబంధమైన విషయంలో తోపులాటలో మృతి.రాచాన పల్లెలో ఈ నెల 10 న జరిగిన గొడవ విషయంలో రెడ్డివారి కోనయ్య మృతికి కారణమైన నిందితుల ను నేడు శేఖర్ వారి సిబ్బంది అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు ప్రకటనలో తెలియజేశారు. నిందితులు పార్నపల్లి గంగాధర్, పార్నపల్లి రాజమ్మ, పి లక్ష్మి ప్రసాద్, నాగసాయి రాము,లను వైద్య చికిత్సలు చేసి కోర్టులో హాజరపరచగా కోర్టు రిమాండ్ కు తరలించినట్లు సీఐ శేఖర్ తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంలో ఏడాదిపాలన పూర్తి

### - సంబరాలు చేసుకున్న కూటమి నాయకులు



మడకశిర మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరకాలం పూర్తి కావడంతో నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గురువారం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేడుకలలో భాగంగా కేకును కట్ చేసి అక్కడికి వచ్చిన నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఏడాది పూర్తయిందని, ఈ సంవత్సర కాలంలో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు. బడుగు బలహీన వర్గ ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణ, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాధవరాజు, ఓబులేసు, లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, మైనార్టీల అధ్యక్షులు భక్తర్,, క్లస్టర్ ఇంచార్జ్ లు నాగరాజు, నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెంట్రల్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ల పంపిణీ



ఉరవకొండ . పాఠశాలలు ప్రారంభం రోజునే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తోందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, ఎంఈఓ 2 రమాదేవి, హెచ్ఎం రాజేశ్వరి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ( సెంట్రల్) ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వర్క్ నోట్ బుక్, ఆక్స్ఫర్డ్ డిక్షనరీ,3 జతల ఏకరూప దుస్తులు, బ్యాగు, బూట్లు,2 జతల సాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, పాఠశాల కమిటీ చైర్మన్ తలారి మల్లికార్జున, పంచాయతీ వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, చేజాల ప్రభాకర్, నాయకులు ధనుంజయ, నిమ్మల ప్రసాద్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ చుట్టూ అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు



అగళి మేజర్ న్యూస్: పాఠశాల పునః ప్రారంభమైంది కానీ మోడల్ స్కూల్ హాస్టల్ లో బాలికలు చదవాలంటే భయం పడుతున్నారు. హాస్టల్ చుట్టూ అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరగడంతో రాత్రిపూట భయం వేస్తోందని బాలికలు తల్లిదండ్రులతో తెలుపుతున్నారు. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో ఇక్కడ పందులు కుక్కలు పాములు తేళు సంచరిస్తూ రోజు నిద్రలేమితో బాధపడాల్సి వస్తోందని బాలికలు అంటున్నారు. దోమలు కుడితే విష జ్వరాలు సోకి అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందన్నారు. దీనికి తోడు సరిపడు మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థినీలు బయటకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. తాగునీరు కూడా బయట నుండి విద్యార్థినిలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను వసతి గృహాలకు పంపేందుకు వెనుక ముందు ఆలోచిస్తున్నారు. బాలికల వసతి గృహాలలో సంబంధిత శాఖ ఉన్నతాధి కారుల పర్యవేక్షణ కరువైంది.. అయితే బాలికల హాస్టల్లోమరుగుదొడ్లు కిటికీ తలుపులు మరమ్మత్తుల కొరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కేజీబీవీ 54 స్కీం నుండి స్టేట్ ఆఫీసు నుంచి 2 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని అయితే సత్యసాయి జిల్లా లోని 10 మోడల్ స్కూల్ హాస్టల్ కు సమగ్ర శిక్ష ఆఫీసు నుంచి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని అధికారుల నుంచి సమాచారం. కావున ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి బాలికల హాస్టల్ లో మరమత్తులకు నిధులు మంజూరు చేయాలని విద్యార్థినిలు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రజల అభిప్రాయం మేరకే రుద్రభూమిని అభివృద్ధి చేద్దాం..

### - మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్:ప్రజల అభిప్రాయం మేరకు రుద్ర భూమి ని అభివృద్ధి చేద్దామని మున్సిపల్ చెర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద రుద్ర భూమి అభివృద్ధి పై గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, పురోహితులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి మాట్లాడుతూ పట్టణంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం, చింతల వెంకటరమణ స్వామి ఆలయం లను పురావస్తు శాఖ అధికారులు, కొంత ముడి సరుకు దాతలు సహాయం మేరకు ఆలయాల అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. అందులో భాగంగానే హిందువులందరికీ ప్రతి ఒక్కరికి ఉపయోగపడే రుద్ర భూముని కూడా ప్రజల సలహా మేరకు వాటిని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తాడిపత్రి అభివృద్ధి తన లక్ష్యమని, దీనికి పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం ఆయన పలువురి అభిప్రాయాలను రుద్ర భూమి అభివృద్ధిపై అడిగి తెలుసుకున్నారు.

**డ్రైనేజీ సమస్యకు త్వరలోనే స్వస్తి పలుకుతాం..**

అలాగే ప్రధానంగా పట్టణంలో ఎదురవుతున్న డ్రైనేజీ సమస్యకు స్వస్తి పలకడానికి పలుచోట్ల మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. డ్రైనేజీలో మురుగునీరు,వ్యర్థాలు మాత్రమే వెళ్లేందుకు ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, బిజెపి నాయకులు, హిందూ సంఘాల నాయకులు, పురోహితులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సిండికేట్ నగర్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్య కిట్ల పంపిణీ కార్యక్రమం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గురువారం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జింకా నారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు మంజునాథ్, రాప్తాడు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, టిడిపి నాయకులు నాగరాజులు హాజరై విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభమైన తొలిరోజే.... విద్యా కిట్ల పంపిణీ, తల్లికి వందనం పథకం ప్రారంభోత్సవానికి జీవో విడుదల చేయడం.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.